# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 06, మార్చి 2026 | 16 పేజీలు






## రూ.40 లక్షలతో జర్మన్ టెక్నాలజీతో యాదాద్రి దేవస్థానంలో షెడ్ల నిర్మాణం

యాదగిరిగుట్ట మార్చి 3 (ప్రభాతవార్త)
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో భక్తులు వేసవి తాపానికి

2వ పేజీలో..

# కాసులు కురిపిస్తున్న.. పచ్చ పెన్ను!




2 లో..

**సూర్యాపేట బ్యూరో, మార్చి 5 (ప్రభాతవార్త) :** ఒక అధికారి నిర్ణయం అని గుర్తించడానికి, నిజనిర్ధారణ ధ్రువీకరణ కోసం గెజిటెడ్ హోదా గుర్తింపుగా ఉపయోగించే పచ్చ పెన్ను ఓ మండల అధికారికి కాసులు కురిపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళ్యాణలక్ష్మి, పెన్షన్ పత్రాలతో పాటు ఇతర గెజిటెడ్ సంతకాలు అవసరమైన ఫైళ్లపై పనిని బట్టి ఒక్కో సంతకానికి రూ.1,000 నుంచి రూ.5,000 వరకు అప్పనంగా వసూలు చేస్తున్నట్లు పలువురు బహిరంగంగానే చెబుతున్నారు.

అక్రమ సంపాదనపై అమితమైన ఆసక్తి ఉన్న సదరు అధికారి అన్ని రకాల పనుల్లో తలదూర్చి అవకాశం ఉన్నంతవరకు దండుకోవడం ఆనవాయితీగా మారిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**సంతకం ఏదైనా వెయ్యి నుంచి ఐదు వేలు వరకు వసూలు...**

**బోర్ల చుట్టూ ఇంకుడు గుంత ఏర్పాటుకు జిపి వర్కర్లే కూలీలు...**

**వివాహ తప్పుడు ధ్రువీకరణకు 40 వేలు గిఫ్ట్.?..**

**అక్రమ సంపాదనంపై అమితమైన ప్రేమ**

**బోర్ల చుట్టూ ఇంకుడు గుంతల పనుల్లోనూ కమిషన్ లు :** మండలంలోని ఒక గ్రామపంచాయతీలో చేపట్టిన ఇంకుడు గుంతలు, వట్టిపోయిన బోర్ల చుట్టూ భూగర్భ జలాలు పెంపుదలకు ఏర్పాటు చేసిన నిర్మాణ పనుల్లో కూడా కమిషన్లకు కక్కుర్తి పడినట్లు విమర్శలు ఉన్నాయి. నైపుణ్యం గల కాంట్రాక్టర్లు లేదా కూలీలను వినియోగించకుండా గ్రామపంచాయతీ సిబ్బందినే కూలీలుగా ఉపయోగించి నాసిరకం నిర్మాణాలు చేపట్టినట్లు వార్తలు

**నిర్వహణకు నిధుల గ్రహణం..**

**43 నెలలుగా విడుదల కాని బడ్జెట్**

**ఉమ్మడి జిల్లాలో పేరుకుపోయిన రూ.12.15 కోట్ల బకాయిలు**

**మరుగుదొడ్లు లేక మహిళా రైతులు, అధికారులకు ఇబ్బందులు**

**ఎఇఓలకు తప్పని నిర్వహణ భారం**




2 లో..

# నెరవేరని.. లక్ష్యం!

**రైతు వేదికలు అలంకార ప్రాయం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, పంటలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలు అందించేందుకు ప్రభుత్వం ఎంతో ఆశయంతో నిర్మించిన రైతు వేదికలు అనేక ప్రాంతాల్లో తమ అసలు లక్ష్యాన్ని నెరవేర్చలేక అలంకారప్రాయ కట్టడాలుగా మారుతున్నాయి. నిర్మాణం పూర్తై సంవత్సరాలు గడిచినా నిర్వహణకు అవసరమైన నిధులు విడుదల కాకపోవడంతో రైతు వేదికలు క్రమంగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.ప్రభుత్వం రైతు వేదికల నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించినప్పటికీ, గత 43 నెలలుగా ఆ బడ్జెట్ విడుదల కాకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారిందని వ్యవసాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి. శుభ్రత, చిన్నపాటి మరమ్మతులు, విద్యుత్ బిల్లులు, తాగునీటి వంటి అవసరాలకు నిధులు లేకపోవడంతో అనేక వేదికలు మూసివేత పరిస్థితికి చేరుకున్నాయి.

# ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక

**నేటి నుండి జూన్ 12 వరకు కొనసాగనున్న కార్యక్రమం**

**ఐదు దశల్లో కార్యక్రమాలు**

**10 థీమ్‌లతో కార్యక్రమాలు**

**అన్ని స్థాయిల్లో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం**

**సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్లు**

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)
ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులందరికీ అందాలి. పథకాలను గ్రామ సభల్లో ప్రజలకు తెలియజేయాలి. నేటి నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు నిర్వహించే ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అన్ని స్థాయిలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి. 99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను ఐదు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వము నిర్ణయించింది. 10 థీమ్ లతో కార్యక్రమాలను

2వ పేజీలో..

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ టౌన్ మార్చి 05, ప్రభాతవార్త
నల్గొండ జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా



2వ పేజీలో..

# కాసులు కురిపిస్తున్న పచ్చ పెన్ను.!

## మొదటి పేజీ తరువాయి..

వినిపిస్తున్నాయి. అట్టి పనుల్లో పనిచేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు కూడా చెల్లించలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వివాహ ధ్రువీకరణకు రూ.40 వేల బేరం.? :**

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామపంచాయతీకి చెందిన ఒక వ్యక్తికి 2024 చివరి నెలలో వివాహం జరిగింది. అయితే దురుద్దేశంతో ఆ జంట వివాహ నమోదు పత్రం తీసుకోలేదు. అట్టి వివాహ నమోదు ను 2024 బదులు, 2025 సంవత్సరంలో వివాహం అయినట్టు మార్చి ధ్రువీకరణ చేసి ఇవ్వడానికి, ఆ జంట విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో అదే గ్రామపంచాయతీ పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ మధ్యవర్తిత్వం వహించి, వివాహ ధ్రువీకరణ పత్రం కోసం రూ.40 వేల వరకు బేరం కుదిర్చినట్లు తెలుస్తోంది. దీంతో కార్యదర్శికి సదరు అధికారి వివాహ ధ్రువీకరణ పత్రం మార్చి ఇవ్వాలని పురమాయించగా చేసేదేమీలేక జారీచేసినట్లు విశ్వసనీయ సమాచారం.

**చేయని పనులకు ఎంబీలు సృష్టించి నిధుల దోపిడి.?**

అదేవిధంగా మండల అధికారి ప్రత్యేక అధికారిగా ఉన్న గ్రామపంచాయతీలలో చేయని పనులకు ఎంబీలు సృష్టించి భారీ మొత్తంలో నిధులు కాజేసినట్లు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. గతంలో అక్కడ పనిచేసిన ఒక పంచాయతీ కార్యదర్శి బదిలీపై వేరే మండలానికి వెళ్లి తన సర్వీస్ బుక్‌పై సంతకం చేయమని కోరగా, రూ.1,000 ఇస్తే గానీ సంతకం చేయలేదంటే ఆ ఉత్తమ అధికారి అవినీతి ఏ స్థాయిలో ఉందో తెలిసిపోతుంది.

**15వ ఆర్థిక సంఘం నిధులలో పర్సంటేజీలు :**

ఇటీవల విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా ఆ అధికారికి కాసుల వర్షం కురిపించినట్లు సమాచారం. మండలంలోని ఆయా గ్రామపంచాయతీలలో ప్రతి గ్రామపంచాయతీ నుండి అక్కడ పనిచేసే కార్యదర్శుల పరిస్థితిని బట్టి పది నుంచి పదిహేను శాతం వరకు మామూలు ముట్టచెప్పిన తర్వాతే బిల్లులు పాస్ చేసినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కమిషన్ రూపంలో వచ్చిన నిధులను తన కుటుంబ సభ్యులు, బంధువుల ఖాతాల్లోకి మళ్లించి తాను ముందుగా పెట్టుబడి పెట్టి తర్వాత తిరిగి పొందినట్లు చెప్పడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**విచారణ చేపట్టాలని ప్రజల డిమాండ్ :**

జిల్లా అధికారులు స్పందించి, కాంట్రాక్టర్ అవతారం ఎత్తి బిల్లులు డ్రా చేసిన స్టేట్మెంట్లు, రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి అసలు నిజాలను వెలికితీయాలని, అక్రమాలకు వేదికగా మారిన పచ్చ పెన్ను హోదాను కూడా రద్దు చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నెరవేరని లక్ష్యం

## మొదటి పేజీ తరువాయి..

ఇక చాలా గ్రామాల్లో రైతు వేదికల వద్ద మరుగుదొడ్లు లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు మహిళా రైతులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు కూడా కార్యక్రమాల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో రైతు వేదికల నిర్వహణ బాధ్యతలు పూర్తిగా వ్యవసాయ విస్తరణ అధికారులైన ఎఇఒలపై పడుతున్నాయి. ఇప్పటికే పంటల పర్యవేక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, రైతులకు సాంకేతిక సలహాలు ఇవ్వడం వంటి పనులతో బిజీగా ఉన్న ఎఇఒలు వేదికల శుభ్రత, నిర్వహణ, సమావేశాల ఏర్పాట్లు వంటి పనులు కూడా చూసుకోవాల్సి రావడంతో అదనపు భారం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు మార్గదర్శక కేంద్రాలుగా నిలవాల్సిన రైతు వేదికలు ప్రస్తుతం నిధుల కొరత, ప్రాథమిక సదుపాయాల లేమితో తమ ప్రాముఖ్యతను కోల్పోతున్నాయని రైతులు అంటున్నారు. వెంటనే నిర్వహణ నిధులు విడుదల చేసి, మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించి రైతు వేదికలను సక్రమంగా వినియోగంలోకి తీసుకురావాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**రైతువేదిక నిర్వహణ ఖర్చులు ఇలా..**

రైతువేదిక నిర్వహణకు ప్రభుత్వం రూ.9వేలు కేటాయిస్తుండగా, పరిశుభ్రత, కాపలాదారు ఖర్చులకురూ.3,000, విద్యుత్ ఛార్జీలు రూ.1,000, శిక్షకార్యక్రమాలకు రూ. 2,500, స్టేషనరీ, జిరాక్స్ కురూ.1,000, మంచినీటి సదుపాయానికి రూ.500లు, మరుగుదొడ్ల నిర్వహణకు రూ. 1000 వెచ్చించాల్సి ఉంది. రైతు వేదికల నిర్వహణ ప్రారంభించిన నాటి నుంచి కేవలం ఐదు నెలలకు సంబంధించిన నిధులను మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది .అవి కూడా 2022 ఆగస్టు వరకు మాత్రమే. అప్పటి నుంచి నేటి వరకు (43 నెలలు) రూ.9000 చొప్పున ఆ నిధులు మంజూరు కాకపోవడంతోఏఈవోలే భరిస్తున్నారు.

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్గొండ జిల్లాల పరిధిలోని 314 రైతు వేదికలకు 2022ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఐదు నెలలకురూ.1కోటి 41 లక్షల 30 వేలు విడుదల చేసింది. 2022 ఆగస్టునుంచి నేటి వరకు రైతు వేదిక నిర్వహణ కోసం రాష్ట్రభుత్వం ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రైతు వేదిక నిర్వహణ నిధుల బకాయిలు రూ.12కోట్ల 15 లక్షల 18 ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఏఈవోలపై రైతు వేదికల నిర్వహణ భారంపడుతోంది. ఇట్టి బకాయి నిధులు యాదాద్రి జిల్లాలోని 92 , సూర్యాపేట జిల్లాలో 82 ,నల్గొండ జిల్లా పరిధిలోని 140 రైతు వేదికల నిర్వాణకు బకాయిలు విడుదల కావాల్సి ఉంది.

# ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక

## మొదటి పేజీ తరువాయి..

నిర్వహించనున్నారు. ఐదు దశల్లో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఏప్రిల్ 2న గ్రామ సభలను నిర్వహించాలి. ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలి. మే 2న నియోజకవర్గ స్థాయిలో మే 22న జిల్లాస్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలి. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను చేపట్టాలి. 10 థీమ్స్ విషయానికొస్తే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగు ఫైల్స్ క్లియరెన్స్ చేయాలి. ఆరోగ్యం, అరైవ్,అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, డ్రగ్స్‌కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత క్రీడలు, మహిళలు, పర్యావరణము కార్యక్రమాల ను నిర్వహించాల్సి ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ క్షేత్రస్థాయి లోకి తీసుకెళ్లాల్సిన అవసరం కలెక్టర్లు, అధికారులపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాల కార్యక్రమాలపై ప్రణాళికలు రూపొందిం చాలి. ఈ కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబై ల్ యాప్ అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అందర్నీ ఆకటు ట్టుకునేలా కార్యాచరణ నిర్వహిం చనున్నారు. ప్రతి జిల్లాకి ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ ఆఫీసర్ గా నియమిస్తున్నారు. గురువారము ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కలెక్టర్లు వివిధ శాఖల అధికారులతో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని అధికా రులను ఆదేశించారు. సమగ్ర దిశ నిర్దేశం చేశారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తాసి ల్దార్లు, ఎంపీడీ వోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిష నర్లు, వార్డు అధికారులు తదితరులతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించి సూచనలు చేశారు. మార్చి 6 నుండి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైల్స్ క్లియరెన్స్ అంశాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. రికార్డుల సక్రమ నిర్వ హణ ప్రజలకు సమయానుకూలంగా సేవలందిం చడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటారు. మున్సిపాలిటీలలో తడి పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళ, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమము, హోమ్ రవాణా శాఖల ఆధ్వర్యం లో నిర్వహిస్తారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగంపై ప్రత్యేకత తనిఖీలు చేపడతారు. ఏప్రిల్ 20 నుంచి 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల, ఇందిరమ్మ గృహాల పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటారు. ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు పిల్లల భద్రత, రక్షణ, డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమాల నిర్వహణలో భాగంగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తారు. మే 4 నుంచి 9 వరకు నీటిపారుదల, విచిత్ర శాఖలో సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు, విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్తు సరఫరా అంశాలపై చర్యలు తీసుకుంటారు. మే 11 నుంచి 16 వరకు విద్య అంశంపై పాఠశాలల్లో మౌలిక వసతులు పరిశుభ్రత విద్యార్థుల హాజరు బోధన నాణ్యత పై సమీక్షలు చేస్తారు. మే 18 నుంచి 23 వరకు యువత, క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువ దినోత్సవాలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ చేపడతారు. మే 25 నుండి 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు తీసుకుంటారు. జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణము అంశంపై వృక్షాలు, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలను నిర్వహిస్తారు. మార్చి 7న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో కార్యాచరణ పై మంత్రులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో హాజరు కావాల్సి ఉంటుంది. ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారి ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను కలెక్టర్లు ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాల్సి ఉంటుంది. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్లు పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు.



# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

## మొదటి పేజీ తరువాయి..

తనిఖీ చేశారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఆల్ఫా జూనియర్ కాలేజ్, వేదాంత జూనియర్ కాలేజ్ లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు, శుభ్రమైన మూత్రశాలలు, ప్రథమ చికిత్సతో కూడిన మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని, మాల్ ప్రాక్టీస్ లేదా మాస్ కాపీయింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్షా హాలులోకి అనుమతించాలని పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. డిఐఈఓ దస్రు నాయక్, అధికారులు ఉన్నారు.

# 40 లక్షలతో జర్మన్ టెక్నాలజీతో యాదాద్రి దేవస్థానంలో షెడ్ల నిర్మాణం

## మొదటి పేజీ తరువాయి..



గురికాకుండా ఉండేందుకు దేవస్థానం అధికారులు సరికొత్త విధానాన్ని ఉపయోగించి 40 లక్షల ఖర్చుతో జర్మనీ సాంకేతిక తను ఉపయోగించి షెడ్లను నిర్మాణం చేశారు. ఇవి టెండర్ ప్రక్రియలో భాగంగా 9 నెలలు అనుమతితో కొండపైన ఈ షెడ్లను ఏర్పాటు చేశామని దేవస్థానం అధికారులు తెలిపారు. మార్చి నుంచి జూన్ వరకు అలాగే ఈ షెడ్లను ఉంచుకొని తర్వాత కాలంలో వీటిని తొలగించే అవకాశం ఉందని దేవస్థానం అధికారులు తెలిపారు. అవసరం అనుకుంటే తర్వాత కాలంలో కూడా ఈ షెడ్లను అలాగే ఉంచుకోవచ్చని అధికారులు అంటున్నారు. ఈ షెడ్ల నిర్మాణంతో భక్తులకు వేసవికాలంలో ఎండ వేడిమి నుంచి కాపాడుతుందని అధికారులు తెలిపారు. ఈ షెడ్ల నిర్మాణంతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులు వీటి కింద సేద తీర్చుకునే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ఈ చెట్ల నిర్మాణం ద్వారా చాలామంది భక్తులకు సేద తీర్చుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు

# అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠా అరెస్ట్

## 6 బైకులు స్వాధీనం ఇద్దరు నిందితులు రిమాండ్





**హుజూర్ నగర్ క్రైమ్, మార్చి5, ప్రభాతవార్త:** రద్దీ గా ఉన్న సెంటర్ లలో షాపుల ఎదుట నిలిపి ఉంచిన బైకులను దొంగిలిస్తున్న అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠా ను హుజూర్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. హుజూర్ నగర్ పోలీసు స్టేషన్ లో విలేకరుల సమావేశంలో సి ఐ చరమంద రాజు వివరాలు వెల్లడించారు. గురువారం ఉదయం సమయంలో పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉన్నారన్న విశ్వసనీయమైన సమాచారం ఎస్ఐ మోహన్ బాబు కు అందింది. దీంతో తన సిబ్బంది తో వెళ్ళి వారి వివరాల తో పాటు బైక్ డాక్యుమెంట్స్ అడిగారు. వారి వద్ద సరైన పత్రాలు లేకపోవడంతో స్టేషన్ కు తరలించి తమదైన శైలిలో విచారించారు. పోలీసుల విచారణలో ఏ పి లోని గుంటూరు జిల్లా మేడి కొండూరు గ్రామానికి చెందిన షేక్ మాబు , గుంటూరు సిటీ లోని షేక్ రియాజ్ లు జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని అనుకుని ఇద్దరు కలిసి హుజూర్ నగర్ పట్టణముతో పాటు కోదాడ, ఏపీ లోని గుంటూరు జిల్లా లోని మంగళగిరి, గుంటూరు టౌన్ లోని నగరపాలెం, పట్టాభిపురం లలో రద్దీ ప్రాంతాల లో 6 బైకులు దొంగిలించినట్లు నేరం అంగీకరించారని సి ఐ తెలిపారు. ఆంధ్ర లో బైకులు దొంగిలించిన తరువాత విక్రయించటానికి సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి మండలం కట్టవారిగూడెం లోని షేక్ రియాజ్ తమ బంధువుల ఇంటి వద్ద ఉంచేవారని తెలంగాణా లో దొంగిలించిన వాహనాలు దాచేపల్లి మీదుగా ఏపీ కి తరలించి విక్రయించటానికి యత్నిస్తున్నట్లు చెప్పారు. వీరినుంచి సుమారు 3 లక్షల విలువైన 6 ద్విచక్రవాహనాలు స్వాదీనము చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు సి ఐ చరమంద రాజు తెలిపారు . తక్కువ ధరకు వస్తున్నాయని గుర్తు తెలియని వ్యక్తుల వద్ద వెహికిల్స్ కొనుగోలు చేయవద్దని సి ఐ సూచించారు. విలేకరుల సమావేశంలో పొనుగండ్ల శ్రీనివాసరెడ్డి ,గోలి శంభయ్య, బండి వెంకన్న ,అలీం పాల్గొన్నారు .

# నేరాలు-దారుణాలు

# బీరు సీసాతో యువకుడిపై దాడి

మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాతవార్త



పట్టణంలోని సుందర్ నగర్ కాలనీలో బీరు సీసాతో యువకుడి పై దాడి ఘటన జరిగింది. మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ నాగభూషణ రావు తెలిపిన వివరాల ప్రకారం....సుందర్ నగర్ కాలనీ కి చెందిన ఎల్తూరి అ ఖిల్ అనే యువకుడు వీధిలో నడుచుకుంటూ వస్తుండగా అదే కాలనీ కి చెందిన అన్నదమ్ములు పందిరి ఆకాష్, వికాస్ లు పాత గొడవ దృష్టిలో ఉంచుకొని అఖిల్ ని దుర్భాషలాడి గొడవ పడ్డారు. పారి పోయందుకు యత్నించిన అఖిల్ పై ఆకాష్ బీరు సీసాతో దాడి చేసి మెడపై పొడిచి హత్యాయత్నం చేశాడు. విషయం తెలిసిన పోలీసులు బాధితున్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి నిందితులపై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

# బెట్టింగ్‌లకు బానిసగా మారిన మాజీ బ్యాంకు మేనేజర్

## ఖాతాదారుల సొమ్ము సొంత ఖాతాలోకి మళ్ళింపు...

## బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు ..

## నాలుగు లక్షలు రికవరీ డిఎస్పి రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాత వార్త** పట్టణములోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకులో మేనేజర్ గా పని చేస్తున్న లోడంగి యాదగిరి అనే వ్యక్తి ఖాతాదారుల సొమ్ము సొంత ఖాతాలోకి మళ్లించిన కేసులో గురువారం నిందితుణ్ణి వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.... మాడ్గులపల్లి మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన లోడంగి యాదగిరి కొంత కాలం హైదరాబాద్ లో పలు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల్లో వివిధ హోదాల్లో పనిచేసి 2023లో మిర్యాలగూడ ముత్తు ఫిన్ కార్ప్ హౌసింగ్ లోన్ విభాగంలో మేనేజర్ గా చేరాడు. బ్యాంకులో నగలు తాకట్టు పెట్టిన వారితో పాటు కొందరు బంగారు దుకాణాల నిర్వాహకులను మచ్చిక చేసుకున్నాడు. డబ్బు చెల్లించలేక బంగారం అమ్మేందుకు సిద్దపడ్డ వారిని గుర్తించి గోల్డ్ షాప్ నిర్వాహకుల సాయంతో బేరసారాలు నడిపే వాడు. ఈ క్రమంలో మండల శంకర్ అనే వ్యక్తి ఐఐఎఫ్ఎల్ లో తాకట్టు పెట్టాడు. సదరు బంగారం విడిపించేందుకు గోల్డ్ షాప్ నిర్వాహకుడైన ఉపేంద్రాచారిని పిలిచిన యాదగిరి, శంకర్ పేరుతో ఉన్న బాకీ సొమ్ము చెలిస్తే బంగారం విడిపించి ఇస్తానని నమ్మించి ఉపేంద్రాచారి నుంచి రూ.9,60,000 లు తీసుకొని తన సొంత ఖాతాలో జమ చేసుకున్నాడు. గోల్డ్ రిలీజ్ ప్రాసెస్ కొరకు బ్యాంక్ కు వెళ్ళగా బ్యాంకు వారు నగదు జమ కాలేదని చెప్పారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన ఉపేంద్రదారి పోలీస్ లకు ఫిర్యాదు చేశాడు. యాదగిరి గతంలో కూడా సుధీర్ కుమార్ అనే వ్యక్తిని మోసం చేసినట్లు చెప్పగా నిందితుడు లోడంగి యాదగిరి ని గురువారం అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ. 4 లక్షలు నగదు సెల్ ఫోన్ రికవరీ చేసి రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు. కేసు చేదించిన సీఐ నాగభూషణ రావు, ఎస్ఐ ఏ.సైది రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజరాం నాయక్, రైటర్లు వీరబాబు, నర్సింహ, ప్రసాద్ లను డీఎస్పీ అభినందనలు తెలిపారు.

# వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

మోతె, మార్చి 5 ప్రభాతవార్త..

మండల కేంద్రంలో గురువారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం గోల్ తండ గ్రామానికి చెందిన ధరావత్ మంగత్య, ధరావత్ హరిజ ఇద్దరూ మంగత్య ద్విచక్ర వాహనంపై రోజువారీ కూలీ పనుల కోసం సూర్యాపేటకు వెళ్తుండగా మోతే గ్రామ శివారులోని సూర్యాపేట-ఖమ్మం రహదారిపై అండర్‌పాస్ వద్ద కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ రాంగ్ రూట్‌లో వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని హైవే అంబులెన్స్ ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. హరిజ (30) పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం ఖమ్మంకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మంగత్య ప్రస్తుతం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బురకచర్ల గ్రామానికి చెందిన కోట మహేందర్ రెడ్డి (68), సత్తిరెడ్డి (70) ఇద్దరూ టాటా వాహనంలో సూర్యాపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా మోతే సమీపంలో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే సూర్యాపేట ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోట మహేందర్ రెడ్డి మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థులు చదువులో రాణించాలి

## :జగిని మధుసూదన్



**బీబీనగర్, మార్చి 5 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువులో రాణించాలని పారిశ్రామికవేత్త జగిని మధుసూదన్ అన్నారు. మండలంలోని కొండమడుగు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్స్, స్కేల్స్, పెన్నులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలని, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడెం పాండురంగం, ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, పాఠశాల కమిటీ చైర్మన్ మంద స్వప్న, మాజీ చైర్మన్ రాజ మల్లేష్, సాయి ప్రసాద్, బసవసాయిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, బాల్ రాజ్, ప్రభావతి, శోభారాణి, కవిత, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

భువనగిరి రూరల్ మార్చి 5 ప్రభాతవార్త

భూ సమస్యలు పరిష్కరించాలని భువనగిరి మండలం బి ఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి భూ సమస్యలపై వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వాపురం రిజర్వాయర్ లో బి ఎన్ తిమ్మాపురం గ్రామం ముంపునకు గురవుతున్న సందర్భంగా భూ నష్టపరిహారం కోసం సంవత్సరాల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని అయినప్పటికీ పూర్తిస్థాయిలో రైతులకు భూ నష్టపరిహారం అందలేదని వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ముంపు గ్రామాలలో పర్యటించిసమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర నర్సిరెడ్డి, ఎండి సమివుద్దిన్, కౌన్సిలర్ తహేర మజార్ పాషా, మాజీ వార్డు సభ్యులు దొంకెన అశోక్ గౌడ్, వల్లందాస్ పరమేష్, రైతులు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్‌లోనే పౌర సేవల విచారణ.

కాగిత రహిత విధానానికి శ్రీకారం.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్రంలో పౌర సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం నూతన ఆన్‌లైన్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని ఆర్డీవో ఎన్. వెంకటేష్ తెలిపారు. ఇకపై పౌర సేవల దరఖాస్తుల స్వీకరణ, విచారణ, నివేదికల సమర్పణ మొత్తం ఆన్‌లైన్‌లోనే కొనసాగనుందని వెల్లడించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులు ఆన్‌లైన్‌లో పర్యవేక్షణ చేస్తుంటారు. ఇప్పటికే పలుచోట్ల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను ఆన్‌లైన్‌లో జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైనట్లు దేవేందర్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, అన్ని మండలాల జీపీవోలు, మీసేవ జిల్లా మేనేజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**లిక్కర్ కార్డు పోయినది**

నేను అనగా అంకతి వెంకటేశ్వర్లు (రిటైర్డ్ ఆర్మీ) తండ్రి కోటయ్య , అమీనా బాద్ గ్రామం, అనంతగిరి మండలం, సూర్యాపేట జిల్లా అద్దె ఇంటి నుండి సొంత ఇంట్లోకి సామానులు మార్చుతున్న క్రమం లో ఇండియన్ మిలటరీ క్యాంటిన్ లిక్కర్ కార్డు 3044 నెంబర్ కలది మిస్ అయింది. కావున నా యొక్క లిక్కర్ కార్డు దొరికినవారు కింది నా సెల్ నెంబర్ 8367384807 సమాచారం ఇవ్వగలరు.

# అక్రమ నియామకాలపై విచారణకు నోటీసులు జారీ

**నడిగూడెం, మార్చి 5, ప్రభాతవార్త** :మండలంలోని తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం లో అక్రమ నియామకాలపై అధికారులు చర్యలకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఈనెల 7న విచారణ జరపనున్నట్లు మునగాల బ్రాంచ్ మేనేజర్ వెంకటనారాయణ, సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చంద్రకళ తెలిపారు. గురువారం నోటీసులు జారీ చేశారు. అప్పటి చైర్మన్, సీఈవో, మాజీ డైరెక్టర్లకు నోటీసులు జారీ చేశారు. కొంతకాలంగా తెల్లబెల్లి సొసైటీ లో గతంలో జరిగిన అక్రమాలు, అవకతవకలు నేటికీ విచారణలకు దారితీస్తున్నాయి. సొసైటీ పాలకవర్గం సభ్యులకు తెలియకుండా ఎజెండాలో లేకుండా అప్పటి చైర్మన్ సీఈవో స్థానికంగా నలుగురికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు రికార్డుల్లో పాత తేదీలు వేసి తీర్మానం చేసి అక్రమ నియామకాలకు తెర లేపారని గత పాలకవర్గంలోని ముగ్గురు డైరెక్టర్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై విచారణ చేపట్టాలని ఫిర్యాదుల పేర్కొన్నారు. గతంలో బినామీ పేర్లతో రుణాలు తీసుకున్నారని తిరిగి చెల్లించకపోవడంతో అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో ఒక్కటి ఒక్కటిగా అక్రమాలు బయటపడుతున్నాయి. ఒత్తిడిని తట్టుకోలేక ప్రస్తుత ఇన్చార్జి సీఈఓ మూడు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతము చికిత్స పొందుతున్నాడు. అక్రమ నియామకాలు, సొసైటీలో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ చేపట్టాలని పలువురు మాజీ డైరెక్టర్లు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఈనెల 4న సొసైటీ ముందు నిరసన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన అధికారులు విచారణకు సిద్ధపడ్డారు. సొసైటీలో చోటు చేసుకున్న అక్రమాలు , అవకతవకలపై ఈనెల 7న విచారణకు రావాలని మునగాల బ్రాంచ్ అధికారులు నోటీసులు జారీ చేశారు.

## శోకసముద్రంగా మారిన మొగలాయికో ట
### ఆర్తనాదాల నడుమ ప్రాణ స్నేహితుల అంత్యక్రియలు



**అనంతగిరి మార్చి 05 ప్రభాత వార్త:**
హైదరాబాద్ టు విజయవాడ జాతీయ రహదారి ఆకుపముల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన ప్రాణ స్నేహితులు మృతి చెందడంతో మొగలాయికోట గ్రామం శోకసముద్రంగా మారింది.గ్రామంలో తీరని శోకాన్ని మిగిల్చింది.ఆధారమైన వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. బంధువులు, స్నేహితులు భారీగా తరలిరావడంతో గ్రామంలో పరిస్థితి హృదయ విదారకరంగా మారింది.నిన్నటి కలిసిమెలిసి తమతో తిరిగిన స్నేహితులు కానరాని లోకానికి వెళ్లడంతో స్నేహితుల రోదన అందరిని కన్నీటి పర్వతం చేసింది.బంధువు అంత్యక్రియలు చివరి చూపు కోసం ఆరాటపడుతూ కానరానికి లోకానికి వెళ్లన కిన్నెర వంశి,కోంద్రు దావీదు అంత్యక్రియల్లో కుటుంబ సభ్యులు రోదస్తున్న తీరు కలచివేసింది.చేతికొచ్చిన కొడుకులు మృత్యువుడిలో ఉన్నారనే నిజాన్ని కుటుంబ సభ్యులు నమ్మలేకపోతు న్నారు. కొడుకా నీకోసం బంధువులు వచ్చారు.స్నేహితులొచ్చారు.ఊరు ఊరే వచ్చింది లేచి ఒక్కసారి చూడరా అంటూ కన్న తల్లిదండ్రులు, తోబు ట్టులు రోడిస్తుంటే ప్రతి ఒక్కరి కళ్ళల్లో నీళ్ళు చెమ్మగించాయి.వంశీ దావీ దుల అంత్యక్రియలు ఒకే వాహనంపై ఆర్త నాదాల నడుమ సాగింది. ప్రాణ స్నేహితులు ఆత్మలకు శాంతి చేకూరాలని పలువురు కోరుకున్నారు

## విద్యార్థుల కు సులభ పద్ధతి లో బోధించాలి
### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**మునగాల, మార్చి 5, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు సులభ పద్ధతిలో విద్యాబోధన బోధించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉపాధ్యాయుల కు ఆదేశించారు. ఆకుపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. తొలుత ఉన్నత పాఠశాల ను సందర్శించిన ఆయన విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకొని, ముఖ గుర్తింపు విధానంలో హాజరు నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలిం చారు. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది ,పదో తరగతుల గదులను సంద ర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడి బోధన విధానంపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్ని తరగతుల ను పరిశీలించిన కలెక్టర్, ఏడు, ఎనిమిది,తొమిది తరగతి, పదవ తరగతి విద్యార్థులతో అన్ని సబ్జెక్టులలో మాట్లాడించి వారిగా పఠన నైపుణ్యాలను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, పరిశీలించారు. కుర్చీలు, బెంచెస్ కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టు లలో పట్టు సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదాలు సరైన ఉచ్చారణ, అర్థ వివరణతో పాటు ఆంగ్ల పదాలను తెలుగులో సరిగ్గా అనువదించి బోధించాలని తెలిపారు. విద్యార్థులు చదివింది అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థి క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని చేయాలన్నారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధతో వినాలన్నారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలను పెన్నులను అందించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



**కోదాడ, మార్చి 5, ప్రభాతవార్త:**
స్థానిక పెన్షనర్ల సంఘ భవనంలో ఈనెల 7 న శనివారం నిర్వహించే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, సంఘ సభ్యులతో కలిసి బ్రోచర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. సోమాజిగూడ యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో నిపుణులైన వైద్య బృందం చే న్యూరో, గుండె, ఆర్థో వైద్యుల బృందం రానున్నారని తెలిపారు. ఈసీజీ, 2డి ఎకో, ఎముకల సాంద్రత వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయని ఇట్టి అవకాశాన్ని ఉద్యోగులు,పెన్షనర్లు,సామాన్య ప్రజలు సైతం అన్ని వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోదాడ సంఘ కార్యాలయంలో ముందుగా పేరు నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాంబాబు, సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి, కార్యదర్శి రఘువరప్రసాద్, అసోసి యేట్ అధ్యక్షులు జానయ్య, విద్యాసాగర్, భ్రమరాంబ పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ ఒకేసారి
### ఆదేశాలు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

**నడిగూడెం, మార్చి 5, ప్రభాతవార్త :**
ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి రేషన్ కార్డులు కలిగిన వారికి ఒకేసారి బియ్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వము నిర్ణయించి ఆదేశాలు జారీ చేసింది. గోదాములలో బియ్యం నిల్వలను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలో బియ్యం నిల్వాలపై జిల్లా అధికారుల నుంచి రాష్ట్ర ఉన్నత అధికారులు వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. ఎఫ్సీఐ గోదాములలో పెద్ద ఎత్తున బియ్యము నిల్వలు ఉన్నాయి. బియ్యం ముగిపోకుండా ఉండేందుకు లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం భావించింది. జిల్లాలో 610 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. 3,55,057 రేషన్ కార్డులు ఉన్నాయి. వీరందరికీ మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వనున్నారు.

## రోడ్డు ప్రమాదం కేసులో కారు
### డ్రైవర్ కు 15 నెలలు జైలు

**అనంతగిరి మార్చి 05 ప్రభాత వార్త:**
రెండు సంవత్సరాల క్రితం బాధ్యతారాహిత్యంగా,వేగంగా కారు నడుపుతూ ప్రమాదానికి కారణమైన కార్ డ్రైవర్ నేరం రుజువుకావడంతో గురువారం రోజున జైలు శిక్ష పడింది.అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గొండ్రియాల గ్రామానికి చెందిన బండారు మోహన్రావు 2024వ సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఈ రోడ్డు ప్రమాదానికి కారణమైన ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లాకు చెందిన కారు డ్రైవర్ షేక్ బాజీపై అనంతగిరి పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేశారు.కాగా గురువారం ఈ కేసుపై వాదోపవాదాలు జరిగాయి.కేసు రుజువు కావడంతో కోదాడ మొదటి అదనపు న్యాయస్థానం న్యాయమూర్తి ముద్దాయికి 15 నెలలు జైలు శిక్ష, రూ.2500 జరిమానా విధించారని ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.




## సిపిఎం నాయకుల సంతాపం



**నడిగూడెం, మార్చి 5, ప్రభాతవార్త:**
మండలంలోని బృందావన పురం గ్రామానికి చెందిన సిపిఎం నాయకురాలు కంభంపాటి అలివేలమ్మ మృతి పట్ల మండల సిపిఎం నాయకులు సంతాపం ప్రకటించారు. పార్థివ దేహం పై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులంతా సిపిఎం పార్టీలో పనిచేశారని, ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు అని అన్నారు. అలివేలమ్మ గత మూడు దశాబ్దాలుగా సిపిఎం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేశారని ఆమె మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎర్రజెండాను వదల లేదన్నారు. ఏనాడు కూడా పార్టీ నివేడకుండా తుది శ్వాస విడిచేంతవరకు సిపిఎం లో కొనసాగారన్నారు. రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆమె మృతి పట్ల బృందావనపురం సిపిఎం గ్రామ శాఖ విప్లవ జోహార్లు అర్పించింది. సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ముసుకు వీరస్వామి, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, వెంకన్న, నాగరాజు, అమర్నాథ్, సరిత, నవీను, కవిత తదితరులు సంతాపం తెలిపారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తులు

**నడిగూడెం, మార్చి 5, ప్రభాతవార్త :**
విదేశీ విశ్వవిద్యాల యాల్లో ఎస్సీ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు ఉపకార వేతనాలను పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారులు తెలిపారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నిర్వహిస్తున్న అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ఉపకార వేతనాలకు ఈనెల 31 లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. యుఎస్ఏ, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ దేశాలలోని విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరి చదువుకునే అవకాశం ఉంది.

## కిట్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**కోదాడ, మార్చి 5, ప్రభాతవార్త:**



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ తెలిపారు. హైదరాబాద్ కు చెందిన టెక్నాలజీ సంస్థ క్యూ ఏడ్జ్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. క్యూ ఏడ్జ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మానవ వనరుల నిర్వహణ అధికారి నరేంద్ర, రిక్రూట్మెంట్ హెడ్ ఎం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపిక లలో కళాశాల విద్యార్థి నులు 7 గురు ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థి నులకు వార్షిక వేతనం 5,00,000/ రూపాయలు ఉంటుందని కంపెనీ మానవ వనరుల అధికారులు తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణి ద్వారా అభినందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు,టీపీవో పుష్ప లత, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సాగర్ ప్రాజెక్టు పరిశీలించిన కె. జి. బి ఓ చీఫ్ ఇంజనీర్

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త మార్చి, 5 :**

నాగార్జునసాగర్ ప్రాజెక్టును గురువారం నాడు కేంద్ర జల వనరుల సంఘం కృష్ణా గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీర్ ఎంఎస్ సహారే సందర్శించి పరిశీలించారు. దీనిలో భాగంగా నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం తెలియజేసే ప్రాంతాన్ని, డ్యాం క్రస్ట్ గేట్ల విభాగాన్ని, కంట్రోల్ రూమ్ లను పరిశీలించారు. వీరికి సాగర్ ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆండాలు, కృష్ణయ్య,



సత్యనారాయణలు కేంద్ర జల వనరుల సంఘం



చీఫ్ ఇంజనీర్ కి వివరించారు. అనంతరం టెలీమెట్రి విధానాన్ని పరిశీలించారు. వీరు నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధ చరిత వనంలోని బుద్ధుని పాదాలు వద్ద పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించారు. అనంతరం బుద్ధ చరితవనం, ధ్యానవనం, స్తూప వనాలను వీక్షించారు. మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు వీరిచే బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం బుద్ధవనం కండువాలతో సత్కరించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ మ్యూజియాన్ని అక్కడ నిర్మించిన పునర్నిర్మిత కట్టడాలైన అశ్వమేద యజ్ఞశాల, మహాస్తూపం,సింహాల విహారాన్ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడు సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుద్ధవనం, నాగార్జునకొండ చారిత్రక విశేషాలను వివరించారు. వీరితోపాటు( సి డబ్ల్యూ సి )కేంద్ర



జల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధీరజ్ సింఘాల్, జె. ఇ. ఉమా శంకర్ తదితరులు ఉన్నారు.




## పదవ తరగతి పరీక్ష సామాగ్రి అందజేత



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 5**

నందికొండ మున్సిపాలిటీ పైలాన్ మోడల్ హై స్కూల్ లో పదవ,తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో విద్యార్థులనుద్దేశించి మహారాజుల సేవా సంఘం సభ్యులు మరియు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.... విద్యార్థుల చేతిలో దేశ భవిష్యత్తు ఉంది మంచి గొప్ప లక్ష్యాలు కలిగి ఉండాలి, ఒక నిబద్ధత, నియమం, నిరంతరం లక్ష్యం వైపు మాత్రమే ఆలోచనలు సాగాలని ... అప్పుడే మీరు నిర్దేశించుకున్న లక్ష్యం చేరుకుంటారు...... మీరు ఉన్న ఊరికి... కన్న తల్లిదండ్రులకు , విద్యనేర్పించిన గురువులకు మంచి పేరు తెచ్చినవారవుతారాని.. సమాజానికి భవిష్యత్తులో మీరు కూడా మీ వంతు ఇతరులకు సహాయపడే గుణం రావాలని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమ లో మహారాజుల సేవా సంఘం సభ్యులు బద్రి, వీరబాబు, నకులరావు,పుల్లారావు,సతీష్,షాను,జ్యోతి అనూష నాగరాజు ప్రధానోపాధ్యా యులు శేష తదితరులు ఉపాధ్యాయబృందం .పాల్గొన్నారు

## ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక



**తుర్కపల్లి మార్చి 5 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అంబటి శోభారాణి మాట్లాడుతూ పదవ తరగతి అనేది పాఠశాల జీవితానికి ఒక మైలురాయి లాంటిదని ,పదవ తరగతిలో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తుకు బాటలేస్తుందని భవిష్యత్తులో ఏమి చేయాలన్నా ఏ వైపు ప్రయాణం చేయాలన్నా పదవ తరగతి అనేది చాలా ముఖ్యమని విద్యార్థులు ఆచితూచి అడుగులు వేయాలని విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు మంచి ఆటపాటలతో అందరినీ అలరించారు. విద్యార్థులు పాఠశాలల్లో గడిపిన తమ భావాల్ని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## బాలుర మిస్సింగ్ కేసులో కార్తీక్ మృతదేహం లభ్యం

**హాలియా, ప్రభాత వార్త, మార్చి 5:**



ఈనెల మూడో తేదీన జరిగిన మిస్సింగ్ కేసు విచారణలో భాగంగా నాగార్జునసాగర్ ఎడమ కాల్వలోని పెద్దదేవులపల్లి రిజర్వాయర్ ప్రాంతంలో గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టగా గురువారం మధ్యాహ్నం ఆలేటి కార్తీక్ మృతదేహం లభించింది. సందర్భంగా పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించి తల్లిదండ్రులకు మృతదేహాన్ని అప్పగించారు. కేసు విషయంలో తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**నిడమనూరు ప్రభాతవార్త మార్చి5**

మండల కేంద్రంలోని ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నేడు విద్యార్థులే అధికారులై ఒక్కరోజు ఉపాధ్యాయులై ప్రభుత్వ పాఠశాలను పాలించుకోవడం జరిగింది. విద్యాశాఖ మంత్రిగా అరిఫా, కలెక్టర్ గా వి నిత్యశ్రీ, డీఈవోగా ఏ యగ్నేష్ ఎంఈఓ గా గౌతమ్ కాంప్లెక్స్ హెచ్ఎంగా ఏ సాయి, హెచ్ఎం గా ఆర్ స్వాతి టీచర్లుగా పోషించడం జరిగింది. గ్రామ సర్పంచ్ శేషరాజుసంధ్యా పాల్గొని వివిధ పాత్రలు పోషించిన విద్యార్థులకు జ్ఞాపికలు బహుమతి ప్రధానం చేశారు. ప్రాథమిక పాఠశాలకు మంచిగా చదివి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు కాంప్లెక్స్ హెచ్ఎం గౌతం మాట్లాడుతూ సమాజంలో మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయురాలు చంద్ర కళ కే. శ్రీను కుమార్, టి. ఝాన్సీ, పి. పూర్ణిమ, కే స్వాతి, ఏ స్వాతి విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి5**



మండల కేంద్రంలోని నిడమనూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 20262027 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తుల స్వీకరణ గడువు ను ఈనెల పదవ తేదీ వరకు పొడిగించినట్లు మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ బూరుగు నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో 100 సీట్లు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

## గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులు తోడ్పాటును అందించాలి



**తుర్కపల్లి ,మార్చి 5 ప్రభాతవార్త**

గ్రామాభివృద్ధి కోసం గ్రామస్తులు తోడ్పాటును అందించాలని సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామంలో సర్పంచ్ అధ్యక్షన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలం సంభవించడంతో గ్రామంలో మంచినీటి సరఫరా మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గ్రామ సిబ్బందికి తెలిపారు. వేసవికాలంలో ప్రజలకు ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం అందేలా ఉండాలని సూచించారు. గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనే గొప్ప సంకల్పంతో ముందుకెళ్తున్నామని ప్రజలంతా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడవత్ పార్వతి చిన్న నాయక్ ,పంచాయితీ కార్యదర్శి రమాదేవి,వార్డు మెంబర్లు నర్సింహులు,మహేష్,నరేష్ నాయక్ గ్రామ యువకులు ,మహిళలు ,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల సమీక్ష

**తుంగతుర్తి . మార్చి 5. ప్రభాత వార్త**

ఉపాధి హామీ పనులతో గ్రామాల్లోని సమస్యలు పరిష్కారం అవుతాయని సోషల్ ఆడిట్ డి ఆర్ పి ప్రకాష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నిర్వహించిన 2024!!2025 ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సోషల్ ఆడిట్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో 19 ఉపాధి హామీ పనుల్లో భాగంగా 50 లక్షల రూపాయలు వెచ్చించినట్లు అధికారులు తెలిపారు ఈ పను లలో కొన్ని చేయని పనులకు ,చేయని సంతకాలకు డబ్బులు తీసుకున్నట్లు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు .దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడే అవకాశం ఉందని అన్నారు. ఈ విషయాన్ని జిల్లా డి ఆర్ డి ఏ అధికారులకు తెలియజేస్తామని అన్నారు. జిల్లా అధికారులతో మాట్లాడి గ్రామంలో ఎక్కువ మంది కూలీలకు ఉపాధి హామీ పనులు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి కుంచాల శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ సరిత వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు.

## వార్డులలో సమస్యలను గుర్తించాలి: మున్సిపల్ చైర్మెన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 5:**




హాలియా మున్సిపాలిటీ లోని వార్డులలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని త్వరిత గతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమం ప్రణాళికలో మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్లు ఆయా వార్డులలో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించి తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు పిల్లి చంద్రకళ ఆంజనేయులు, చెరుపల్లి ముత్యాలు, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, యేసు రాజు, ప్రసాద్, జేబీన మజారుద్దీన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**చండూరురూరల్, మార్చి5, ప్రభాతవార్త:**



చండూరు మండలంలో గల తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం వివాహన రథోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి రథోత్సవాన్ని పురోహితుల సమక్షంలో ఘనంగా జరిపించారు. శుక్రవారం ఉదయం తెల్లవారుజామున అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణ అధికారి అంబటి నాగిరెడ్డి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొంటూ, వచ్చే భక్తులకు పలు సూచనలు చేస్తూ , భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారు. అదేవిధంగా చండూరు సిఐ ఆదిరెడ్డి, ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. గురువారం ఎంపీడీవో బండి యాదగిరి శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ బోయపల్లి రాజేష్ గౌడ్, చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కౌన్సిలర్ బుషిపాక వాసు, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, రామలింగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తలు బోయపల్లి రాములుగౌడ్, కురుపాటి వెంకటమ్మ ముత్తయ్య, జిల్లా నరసింహా, కారు వంగ నరసింహా, కారువంగ తిరుపతయ్య, ఆలయ పూజారులు శంకర్ శర్మ, గిరి ప్రసాద్‌శర్మ , హరి ప్రసాద్‌శర్మ, మహిళలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్తయ్య మృతి బాధాకరం...



**చింతపల్లి, మార్చి5, ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట)గ్రామానికి చెందిన ఐతమోని సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను గురువారం గ్రామ పెద్దలు మర్రు పాండు రంగారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుడి భార్య ప్రమీలకు 9500 నగదు, 25 కిలోల బియ్యంను ఆర్థిక సహాయంగా అందజేశారు. గ్రామంలో ఎవ్వరు చనిపోయిన కూడా ఈవిదంగా ఆర్థిక సహాయం చేస్తూ, గ్రామా ప్రజల మన్నలను పొందుతున్నారు మర్రు పాండురంగారావు. ఈకార్యక్రమంలో కాయితి శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి చంద్రయ్య, కళ్యాణ్, నువర్ణ, భారతమ్మ, ప్రసాద్, వంశీ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై దాడిని ఖండించండి

**తల్లాడ, మార్చి 05, ప్రభాతవార్త**




ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు కలిసి దాడి చేయటాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండించింది. మండల కేంద్రమైన తల్లాడలో గురువారం కమిటి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎస్‌కె లాల్‌మియా మాట్లాడుతూ ఆయిల్ సంపద ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దేశాలు ఇరాన్ దేశ సార్వభౌమాధికారంపై, ప్రజల నివాస స్థలాలపై, చిన్న పిల్లలపై బాంబుల వర్షం కురిపించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా యుద్ధ దాడుల నుండి వెనక్కి తగ్గాలని, శాంతి చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు ఈ దాడులను ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు నారాయణ, భిక్షం, రామకృష్ణ, విష్ణువర్ధన్, వెంకటేశ్వర్లు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

**కొండమల్లేపల్లి, మార్చి5, ప్రభాతవార్త:**



రాష్ట్రంలోవిద్యార్థుల పాలిట శాపంగా మారిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల అంశంపై రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు కేతవత్ బాబురామ్ నాయక్ తీవ్రంగా స్పందించారు. 16 లక్షల మంది నిరుపేద, దళిత, గిరిజన వెనుకబడిన తరగతుల విద్యార్థుల విద్యను నిలిపివేయడం ప్రభుత్వ వైఫల్యమేనని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి ఉన్నత చదువులు చదువుతున్నారని, గత రెండు మూడేళ్లుగా పేరుకుపోయిన బకాయిలవల్ల విద్యార్థులు కాలేజీ ఫీజులు చెల్లించలేక, పరీక్షలు రాయలేక మానసిక ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు, ఒక తరాన్ని విద్యాహీనులుగా మార్చే కుట్ర అన్నారు. కాలేజీల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో చదువు పూర్తయిన విద్యార్థులు ఉద్యోగ ఇంటర్వ్యూలకు వెళ్లలేక, ఉన్నత చదువులకు దరఖాస్తు చేసుకోలేక అగమ్యగోచర స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే కాలేజీలతో మాట్లాడి విద్యార్థుల సర్టిఫికెట్లు విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. నిధుల మళ్లింపుపై శ్వేతపత్రం విడుదల చేయాలని బాబురామ్ నాయక్ డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సుమారు 5 వేల కోట్ల రూపాయల ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను ఒకే విడతలో విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను పెంచి, పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని ప్రభుత్వం స్పందించని పక్షంలోచట్టం ద్వారా నిధుల మళ్లింపు వివరాలను బయటపెట్టి, విద్యార్థుల తరపున న్యాయపోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలు విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని కేతవత్ బాబురామ్ నాయక్ స్పష్టం చేశారు.

# ఎక్సైజ్ సర్కార్ ఖజానాకు రూ. 7,39,860 లక్షలు.



**సూర్యాపేట, మార్చి 05, ప్రభాతవార్త:**

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేయబడిన 24 వాహనాల వేలం బుధవారం నిర్వహించబడింది. ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్. లక్ష్మణ్ నాయక్ పర్యవేక్షణలో, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ స్టీవెన్ సన్ ఆధ్వర్యంలో ఈ వేలం ప్రక్రియ చేపట్టారు. ముందుగా ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం కనీస ధర రూ. 4,06,980 కాగా, పోటీ పద్ధతిలో నిర్వహించిన వేలంలో వాహనాలు మొత్తం రూ. 7,39,860లకు అమ్ముడయ్యాయి. దీంతో అంచనా ధరతో పోల్చితే సుమారు 82 శాతం అధికంగా ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. వేలం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.




# నిబద్ధత కలిగిన మార్సిస్టు కార్యకర్త ముత్తమ్మ




**మునుగోడు మార్చి 05 ప్రభాత వార్త**

నిబద్ధత కలిగిన మార్సిస్ట్ కార్యకర్తగా పనిచేసిన సింగపంగా ముత్తమ్మ లేకపోవడం పార్టీకి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా రాజా, విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలంలు అన్నారు. గురువారం కల్వకుంట్ల గ్రామంలో ముత్తమ్మ స్తూపం ఆవిష్కరణ అనంతరం సంస్మరణ సభలో మాట్లాడుతూ గత 36 సంవత్సరాల క్రితం పార్టీలో పని చేసుకుంటూ తన భర్త మాజీ సర్పంచ్ సింగపంగా నరసింహ చనిపోయారు అయిన కూడా వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతూ కుటుంబ పరంగా ఆటంకాలు వచ్చిన, రాజకీయంగా ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా కూడా మొక్కవోని దీక్షతో ఎలాంటి డబ్బుకు లొంగకుండా నిబద్ధతగా పార్టీ కోసం పనిచేసినా కమశిక్షణ కలిగిన కార్యకర్తలారా ముత్తమ్మ నడుచుకుందని గుర్తు చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని రాజకీయ పార్టీలు పేద ప్రజలను ఆసరాగా చేసుకుని లేని ఆచారాలను బహుజనులపై రుద్దుతూ రాజకీయంగా లబ్ధి పొందుతున్నారన్నారు. లింగస్వామి, విజయలక్ష్మి మాట్లాడుతూ ముత్తమ్మ ఆశయాల బాటలో నడుస్తామని వారు కలలుగన్న సమాజ మార్పు కోసం తమవంతుగా మేము ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సైన్స్ కమ్యూనికేషన్ సబ్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, జన విజ్ఞాన వేదిక సమత సబ్ కమిటీ మెంబర్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, జెవివి రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, కట్ట లింగస్వామి ,అయిత విజయ్ కుమార్, సర్పంచ్ సింగపంగా లక్ష్మమ్మ, చాపల మారయ్య, సాగర్ల మల్లేష్, పగిళ్ల మధు, నారగోని నరసింహా, అయితగోని యాదయ్య, సింగపం దు గౌరయ్య, సింగపంగా ఎల్లయ్య, బొందు సుందరయ్య, కట్ట ఆంజనేయులు, విజయ్ కుమార్, విజయ, యాదయ్య, అలివేలు, పాల్గొన్నారు

# రైతు బంధు డబ్బులను విడుదల చేయాలి...

**సూర్యాపేట టౌన్, మార్చి 05, ప్రభాతవార్త:**

యూరియా యాప్ తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతుబంధు డబ్బులు కూడా వెంటనే ప్రభుత్వం రైతుల అకౌంట్ లో జమ చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.... గురువారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇవ్వవలసిన రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. యాసంగి సాగు రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టవలసిన దుస్థితి దాపురించిందని రైతులు మళ్లీ వడ్డీ వ్యాపారం సంప్రదించవలసిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు యూరియా సరఫరా లో యూరియా యాప్ తో అనేక ఇబ్బందులు పడుతున్నారని రైతులందరికీ ఈ యాప్ మీద అవగాహన ఉండదని ఈ యూరియా సరఫరాకు ప్రత్యామ్నాయ మార్గాలు ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులకు సకాలంలో యూరియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ 500 రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వెంటనే సన్న వడ్ల బోనస్ రైతు ఖాతాలో జమ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ నాయకులు ఎడెల్లి శ్రీకాంత్, దేశగాని హేమలత, రెడ్డి మల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సత్తా చాటిన మహాత్మ జ్యోతి బాపూలే బి.సి. డిగ్రీ కళాశాల విద్యార్థునులు

**సూర్యాపేట టౌన్, మార్చి 05, ప్రభాతవార్త:**

.కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ యూత్ పార్ల మెంట్ 2026 కార్యక్రమాన్ని మహాత్మగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ ఎస్ విభాగం సహకారంతో జిల్లా నోడల్ సెంటర్ శ్రీ వేంక టేశ్వర కళాశాలలో నిర్వహించగా సూర్యాపేట జిల్లా నుండి 120 మందికి పైగా విద్యార్థునులు పాల్గొనగా



ఎంపికైన ఐదుగురు విద్యార్థులు ముగ్గురు మహాత్మ జ్యోతి బాపూలే బి.సి. డిగ్రీ కళాశాల నుండి ఎంపిక అయినారు ఎంపికైన విద్యార్థు నులు ఎస్ అస్మిత, ఎండి జుహాడి మైథిలీలను కళాశాల ప్రిన్సిపాల్ డా కె. రవీంద్రచారి, సిబ్బంది అభినందించి హర్షం వ్యక్తం చేశాశం.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన

**నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 05:**

నార్కెట్‌పల్లి మండలం ఏపి లింగోటం గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధి, ఆత్మనిర్భరత ధ్యేయంగా నూతన మహిళా సమాఖ్య సంఘం భవన నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక సహకారం మరియు చొరవతో ఈ భవన నిర్మాణానికి అడుగులు పడ్డాయని స్థానిక సర్పంచ్ పనస సరోజ వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ మహిళలు ఒకచోట చేరి తమ అభివృద్ధి కార్యక్రమాలను చర్చించుకోవడానికి, శిక్షణలు పొందడానికి ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం నియోజకవర్గవ్యాప్తంగా మహిళల ఆర్థిక స్వావ





లంబన కోసం ప్రభుత్వం తరపున అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్య క్రమంలో నార్కెట్‌పల్లి మండలం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, మాజీ చెర్వుగట్టు డైరెక్టర్ గడ్డం పశుపతి, గద్దగూటి యాదగిరి, తండ సైదులు, ఉప సర్పంచ్ కొరివి శంకర్, వార్డు సభ్యులు గట్టిగుండ్ల పద్మ, కోనేటీ స్వామి, నన్నె సాహెబ్, మండల పంచాయతీ ఏఈ భరత్, గ్రామ కార్యదర్శి సైదిరెడ్డి, పెద్ద సంఖ్యలో మహిళా సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పాజిటివ్ దృక్పథంతో ముందుకు వెళ్లాలి

**కట్టంగూర్, మార్చి 5, ప్రభాతవార్త,**



విద్యార్థులు పాజిటివ్ ఆలోచనలతో ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని మండలంలోని చెరువు అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ వాస్తవ్యులు అయినటువంటి ప్రముఖ మోటివేటర్ ప్రవీణ్ కుమార్, వారి మిత్రులు సాయికిరణ్ లచే పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ లను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా సమయాన్ని వృధా చేయకుండా ఇప్పటినుండే ఒక గొప్ప లక్ష్యం ను ఎంచుకొని ఆ లక్ష్యసాధనలో ఎన్ని ఒడిదుడుకు లు వచ్చినా ఎదుర్కొంటూ, తల్లిదండ్రుల కష్టాలను కళ్ళల్లో నింపుకొని వారి కష్టానికి ప్రతిఫలాలను మీరు సాధించి పెట్టాలి అని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు, పిల్లల కోసం పడే కష్టాలను కల్లకద్దినట్టే చెప్పడంతో విద్యార్థిని విద్యార్థులు కొద్దీ సేపు కన్నీటి పర్యంతమయ్యారు. మార్చి 14 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షల కు సన్నద్ధమవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్ ఫోబియా పై అవగాహనను కల్పించారు. అనంతరం పాఠశాలలోని పదవ తరగతి, తొమ్మిదవ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, కోటిలింగం, నగేశం, లింగయ్య, సంపత్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పుల్లయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించాలి

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కేవలం ఒకే సామా జిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వడం సరికాదు.

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరూరు వెంకటేశ్వర్లు

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 5** రాష్ట్రంలో త్వరలో భర్తీ అయ్యే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించి కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని నిరూపించుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. నకిరేకల్ లో లింగంగౌడ్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియమించిన కార్పొరేషన్ చైర్మన్ లలో ప్రాధాన్యత కలిగిన మరియు అధిక శాతం పదవులను ఒకే ఒక సామాజిక వర్గానికి కేటాయించారని నియమిత పదవులలో కూడా బీసీలకు అవకాశం ఇవ్వకపోతే ఎలా అని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నాం. పేరుకే సామాజిక న్యాయం అని చెప్పుకొని తిరుగుతూ చేతల్లో చూపించకుంటే ఎట్లా అని అన్నారు. మీ చేతిలో ఉన్న పదవులు ఇవ్వకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే బీసీ సమాజం నమ్మదు. ఉమ్మడి



నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి అన్ని పదవులు కేటాయిస్తూ బీసీలను విస్మరిస్తున్నారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీని నమ్ముకుని పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన బీసీలకు మొదటగా మీ చేతిలో ఉన్న కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్ పదవులను బీసీలకు జనాభా ప్రకారం ఇచ్చి బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరూరి వెంకటేశ్వర్లు, జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుగుదు రవి యాదవ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు

## నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

అయిటిపాముల సర్పంచ్ బెల్లి సుధాకర్

**కట్టంగూర్, మార్చి 5, ప్రభాతవార్త,** ప్రస్తుత వేసవిలో నర్స రీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరు అందించడంతోపాటు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండలంలోని ఐటిపాముల సర్పంచ్ బెల్లి సుధాకర్ అన్నారు. గురువారం ఐటిపాములలోగల నర్సరీని సందర్శించి అందులో బ్యాగులను మొక్కలను నింపడానికి పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ మొలకలు రాని బ్యాగ్‌లలో మళ్లీ గింజలు నాటాలన్నారు. ఎదుగుతున్న మొక్కలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఉపసర్పంచి గోపగోని లింగమ్మ, వార్డు సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.



## కోటయ్య సతీమణిని పరామర్శించిన సర్పంచ్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 05**



పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోసపాటి కోటయ్య సతీమణి దోసపాటి శ్రీమతిని గురువారం నార్కెట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జెరిపోతుల భరత్ కుమార్ పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు ఆమె కాలు విరగడంతో శస్త్ర చికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ భరత్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్ర చికిత్స అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దోసపాటి శ్రీమతిని పరామర్శించిన వారిలో వార్డు సభ్యులు వద్దేగోని రామలింగం, నాయకులు రవి, తదితరులు ఉన్నారు.




## వేం.నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 5**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి రాజకీయ ప్రస్థానం మరింత విజయ వంతం కావాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారు

## మృతులకు నివాళులర్పించిన నాయకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ 05** మండలంలోని అక్కనపల్లి గ్రామానికి చెందిన కసిరెడ్డి సుభాష్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు గురువారం ఆయన మృతదేహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన చిన్న తుమ్మల గూడెం గ్రామానికి చెందిన పులిపలుపుల మల్లయ్య భార్య పులిపల్పుల నిర్మల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వంట స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ

: మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్



**చిట్యాల, మార్చి 05, ప్రభాతవార్త** మున్సిపాలిటీలోని వార్డుల్లో శుక్రవారం నుంచి ప్రారంభించనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యాచరణ కార్యక్రమాన్ని పన్నెండో వార్డులో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులో పారిశుధ్యం పెరుగుదల, వీధి దీపాల నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న పౌర సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మీ సైదులు, కమిషనర్ దండు శ్రీను, కౌన్సిలర్లు బొబ్బలి సందీప రాంరెడ్డి, కుక్కల లత రాజేష్, ఎస్కే షబాన అజీమ్, కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

విద్యార్థులతో భోజనం చేస్తూ ఆత్మీయంగా ముచ్చటించిన కలెక్టర్ బి. చంద్రశేఖర్.







**తిప్పర్తి మార్చి 5 ప్రభాతవార్త** విద్యార్థులు పరీక్షల సమయంలో భయ పడకుండ ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన తిప్పర్తి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడుతూ వారి చదువు పై ప్రశ్నలు అడిగారు.గత సంవత్సరం జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల విద్యార్థులు పదో తరగతిలో 563 మార్కులతో టాప్ ర్యాంక్ సాధించిన విషయాన్ని గుర్తుచేసిన కలెక్టర్, ఈసారి 563 కంటే ఎక్కువ మార్కులు ఎంతమంది తెచ్చుకుంటారని? విద్యార్థులను అడిగారు. దీనికి పది మంది విద్యార్థినులు స్పందిస్తూ తాము 563 కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకుంటామని సమాధానం ఇచ్చారు. విద్యార్థుల ధైర్యాన్ని అభినందించిన కలెక్టర్, వారికి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు తెలుసు కున్నారు. దీనిపై కలెక్టర్ విద్యార్థినులను ప్రోత్సహిస్తూ పరీక్షల సమయంలో భయపడకుండా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. తరువాత హాస్టల్ సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, దోమలు ఉన్నాయా, బెంచీలు సరిపోతున్నాయా, మూత్రశాలలు బాగున్నాయా, ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థినులను అడిగి తెలుసు కున్నారు. అలాగే హాస్టల్ మెనూలో ఏ వంటలు చేశారో కూడా ప్రశ్నించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థినులతో కలిసి నేలపై కూర్చొని భోజనం చేశారు. మండల తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో జానయ్య, ఎంఈఓ నరసింహ నాయక్, ఏవో సన్నీ రాజు, ప్రిన్సిపాల్ కే. రాజరాజేశ్వరి, ఇంజనీరింగ్ ఏఈ జ్యోతి, సంబంధిత అధికారులు. కలెక్టర్ వెంట ఉన్నారు .

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నల్గొండ టౌన్ మార్చి 05, ప్రభాతవార్త:



తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మహిళా విభాగం, నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8, 2026 నుంచి 3 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం టిఎన్జీఓస్ భవన్ నల్లగొండ నందు జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి గేమ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో 56 శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొని క్యారమ్స్, చెస్, మ్యూజికల్ చైర్ ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 11:00 నుండి మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును. అలాగే శనివారం టీఎన్జీవో భవన్ నల్లగొండ నందు మహిళా ఉద్యోగుల సభ నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ.బి. చంద్రశేఖర్, కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా అధికారులు పాల్గొంటారు. జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి మాట్లాడుతూ.. జిల్లా మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కుటుంబ బాధ్యతలను వృత్తి బాధ్యతలను నిబద్ధతగా నిర్వహిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే మహిళా ఉద్యోగులు రోజువారి విధి నిర్వహణలో కొంత ఉపశమనం కల్పించే గేమ్స్ లలో తప్పకుండా పాల్గొనాలని అలాగే అన్ని శాఖల మహిళా ఉద్యోగులు శనివారం నిర్వహించే మహిళా ఉద్యోగుల సభను అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

చింతపల్లి మార్చి 5ప్రభాత వార్త :

మండలం పరిధిలోని ఘడియ గౌరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. విద్యా బోధన చేయడంలో ఉపాధ్యాయులు ఎంత కష్టపడుతున్నారో ఈరోజు తెలుసుకున్నామని, గురువుల మాటలు వింటే లక్ష్యాన్ని అందుకోవచ్చని పలువురు విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రధానోపాధ్యాయులుగా చందన, జిల్లా కలెక్టర్ శివ,డిప్యూటీ కలెక్టర్ మేఘన, రీజినల్ జాయింట్ డైరెక్టర్ యుగంధర్, డి ఈ ఓ పవన్, ఆర్ డి వో సాయిలక్ష్మి, విద్యా శాఖ మంత్రి వంశీ, ఎం.పి ఆఫ్రోజ్, ఎం.ఎల్.ఏ సురేష్, డిప్యూటీ డి ఈ వో నవ్య, ఎం.ఆర్. వో తేజ, ఎంపీడివో మానస, ఎంఈ.ఓ సంధ్య వారి యొక్క పాత్ర ల లో సమర్థవంతంగా భాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులు బోధన పరంగా ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి నీరుడు అంజయ్య మాట్లాడుతూ విద్యార్థుల పాఠశాలను ఎలా నిర్వహించాలి ఉపాధ్యాయుల పాత్ర ఎలా ఉంటుంది ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు ఎలా ఉంటాయి విద్యా ఉన్నత అధికారులు, రాజకీయ ప్రతినిధులు, పాఠశాలను సందర్శించిన సమయంలో పాఠశాల పనితీరు ఎలా ఉండాలి అనే అంశాలపై విద్యార్థులు స్వ పరిపాలన దినోత్సవం సందర్భంగా నేర్చుకోవడానికి మంచి సువర్ణ అవకాశం అని అన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణను అలవర్చుకొని భవిష్యత్తులో బాధ్యతాయుతమైన భావి భారత పౌరులు గా ఎదగాలని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించటంతో పాటు 500మార్కులు పైగా అత్యధిక మంది సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనికోరారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.వెంకటేశం, కె.వాణి కుమారి, కె. కృష్ణారెడ్డి, శ్రీలత,హేమ, ఎన్. వెంకటేశ్వర్లు, సుమలత, బి.కృష్ణయ్య, అన్నపూర్ణ, రుద్రమదేవి, తదితరులు పాల్గొన్నారు






# దివ్యాంగుడికి వెంటనే పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశం



**మార్చి 5 ప్రభాతవార్త తిప్పర్తి** గురువారం తిప్పర్తి మండలం, శిలార్మియా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం తనిఖీకొచ్చిన జిల్లా కలెక్టర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు మహేశ్వరం చంద్రయ్య జిల్లా కలెక్టర్‌ను కలిసి తనకు వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అతని సమస్యను తెలుసుకొని, అర్హతలను పరిశీలించి పింఛన్ మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వెంటనే డిఆర్డిఏ (దీళిదీతి) కు ప్రతిపాదనలు పంపించి దివ్యాంగుడి పింఛన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో జానయ్య, హౌసింగ్ ఏఈ జ్యోతి కలెక్టర్ వెంట ఉన్నారు.

# మహాత్మా గాంధీ యూనివర్సిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నల్గొండ, ప్రభాతవార్త మార్చి 05

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నేడు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఏడాది "గివ్ టు గైన్ " అనే నినాదంతో వర్సిటీలోని ఇంటర్నల్ సెల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ వేడుకలకు ఎంజీయూ ఉపకులపతి (వైస్ ఛాన్సలర్) ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. గౌరవ అతిథులుగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. విజయలక్ష్మి, తెలంగాణ విద్యా విధాన ముసాయిదా కమిటీ సభ్యురాలు ప్రొఫెసర్ పద్మజ షా, ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. అంజిరెడ్డి లు పాల్గొననున్నారు. కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎం. వసంత (చైర్‌పర్సన్, ఇంటర్నల్ సెల్, ఎంజీయూ) అధ్యక్షతన సెమినార్ హాల్, ఆర్ట్స్ బ్లాక్, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించనున్నారు. మహిళా శక్తిని చాటిచెప్పేలా, సమాజంలో మహిళల ప్రాముఖ్యతను వివరించేలా ఈ సదస్సు సాగనుంది. ఈ కార్యక్రమంలో వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# మెడికల్ క్యాంపును స్వదినియోగం చేసుకోవాలి

**అడ్డగూడూరు, మార్చి 05 ప్రభాత వార్త:** ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా నేడు పట్టణ కేంద్రంలోనీ ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహించే మెడికల్ క్యాంపును మండల పరిధిలోని ప్రజలు స్వదినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డా.భార్గవి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు నిర్వహించే ఈ మెడికల్ క్యాంపుకు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ క్యాంపులో గైనకాలజీ, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, ఆఫ్తాల్మాలజీ, డెంటల్ తదితర విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు సేవలు అందించనున్నట్లు ఆమె తెలిపారు.

# అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

## రెవిన్యూ అదనపు జిల్లా కలెక్టర్ వెంకారెడ్డి





**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న మహిళల క్రీడా పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మార్చి 5 నుంచి 7 వరకు జరిగే ఈ పోటీలను రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ధనంజనేయులు, తెలంగాణ ఎన్‌జీఓల సంఘం అధ్యక్షుడు భరత్, కార్యదర్శి ఖదీర్, వివిధ శాఖల జిల్లా మహిళా అధికారులు, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి దశరథ్ రెడ్డి, పీడీలు, టీఈటీల కార్యాలయ సిబ్బంది మురళి, జయ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి మాట్లాడుతూ, పురాతన కాలంలో మహిళలకు అన్ని రంగాలలో పాల్గొనే అవకాశాలు చాలా పరిమితంగా ఉండేవని, కానీ నేటి సమాజంలో మహిళలు విద్య, ఉద్యోగం, క్రీడలు, సాంకేతిక రంగాలు వంటి అన్ని విభాగాల్లో ముందంజలో నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు మరింత ధైర్యంగా ముందుకు సాగి అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల పురోగతిని వేగవంతం చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా వ్యూహాలు, వనరులు, కార్యక్రమాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు సమాజంలోని ప్రతి రంగంలో సమాన అవకాశాలు పొందేలా చర్యలు తీసుకోవాలని, వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, ఆధునిక యుగంలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తున్నందున మహిళలు సాంకేతిక రంగంలో కూడా రాణించాలని సూచించారు. ఈ మూడు రోజుల క్రీడా పోటీలను రెండు వయస్సు వర్గాలుగా నిర్వహిస్తున్నారు. నలభై సంవత్సరాల పైబడిన మహిళల కోసం టెన్నికాయిట్ సింగిల్, మ్యూజికల్ చైర్, చెస్, క్యారమ్స్, వేగ నడక, స్కిప్పింగ్ రేసు, నిమ్మకాయ చెంచా పందెం, షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్ పోటీలు నిర్వహిస్తున్నారు. నలభై సంవత్సరాల లోపు వయస్సు గల మహిళల కోసం టెన్నికాయిట్ సింగిల్ ,డబుల్, మ్యూజికల్ చైర్, చెస్, క్యారమ్స్, 50 మీటర్ల వేగ నడక, సూది దారం పోటీ, స్కిప్పింగ్ రేసు, నిమ్మకాయ చెంచా పందెం, షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడా పోటీలు మహిళల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర ఐక్యతను బలపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు.

## వినియోగదారులు హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి

మోత్కూర్, మార్చి 5 ప్రభాతవార్త;



ప్రతి వినియోగదారుడు వస్తువులు కొనుగోలు చేసే ముందు వాటిపై ముద్రించిన వివరాలను పూర్తిగా చదివి, బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య (కాట్‌కో) రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా గురువారం మోత్కూర్‌లోని మండల మహిళ సమైక్య భవనంలో నిర్వహించిన స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రైజ్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న మహిళలకు వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోచం సోమయ్య మాట్లాడుతూ వస్తువులు కొనుగోలు చేసే సమయంలో బరువు, ఎంఆర్పీ ధరలు సరిచూసుకోవడంతో పాటు వస్తువుల నాణ్యతను పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేసే సమయంలో వారంటీ, గ్యారంటీ కార్డులు బిల్లుతో పాటు తీసుకోవాలని అన్నారు. ఒకవేళ వస్తువుల నాణ్యత లోపించి వినియోగదారుడు నష్టపోతే కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించి నష్టపరిహారం పొందే అవకాశం ఉందని తెలిపారు. తూనికలు, కొలతల్లో తేడాలు ఉన్నా, ఆహార పదార్థాల్లో నాణ్యత లోపించినా, సేవల్లో లోపాలు జరిగినా సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం కనిపించినా అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు ఫకీరు, కేపీ రాజు, జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు శైలజ, కోఆర్డినేటర్ లోడే భాస్కర్, వినియోగదారుల మండల ప్రతినిధి పల్లపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజుల ప్రణాళిక లో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీవాణి మాట్లాడుతూ మార్చి6 నుండి 15 వరకు నిర్వహించనున్న పర్యావరణ పరిశుభ్రత, ఫైల్స్ క్లియరెన్స్ పై ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం, వివిధ శాఖ అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి క్రీడ మహోత్సవానికి విశేష స్పందన

**బీబీనగర్, మార్చి 5 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి క్రీడా మహోత్సవానికి యువత, మహిళలు, క్రీడాకారుల నుంచి విశేష స్పందన లభిస్తుందని పీఎంకేల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గొంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ గూడూరు నారాయణరెడ్డి, కో కన్వీనర్ పడమటి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గూడూరు పరిధిలోగల బీర్ల మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ గ్రౌండ్ లో గురువారం నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో ప్రారంభించారు. యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలుగులోకి తీసుకురావడానికి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, క్రికెట్ టోర్నమెంట్ ఇంచార్జ్ చిరిక సురేష్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త

## సమీకృత వ్యవసాయం ద్వారా అదనపు రాబడి

బీబీనగర్, మార్చి 5 ప్రభాతవార్త:



సమీకృత వ్యవసాయం ద్వారా రైతులు అదనపు రాబడిని పొందవచ్చని శాస్త్రవేత్త శ్రీలత పేర్కొన్నారు. మండలంలోని పడమటి సోమారం గ్రామంలో ఏటీఎంటి సౌజన్యంతో రైతులకు సమీకృత వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో యాజమాన్య పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, నాచురల్ ఫార్మింగ్, నానో యూరియా, ఆయిల్ ఫామ్, వరిలో మంచి విత్తనాలు గురించి రైతులకు వివరించారు. భువనగిరి డివిజనల్ ఏడీఎం వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి పద్మ లు మాట్లాడుతూ వివిధ రకాల పంటలు యాజమాన్య పద్ధతులు వివిధ పంటల సాగులపై రైతులకు వివరించారు. రైతుల సందేహాలను ఈ సందర్భంగా నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం అంజయ్య, ఉప సర్పంచ్ అంతరపల్లి ప్రదీప్ గౌడ్, ఏఈవోలు సునీత, ఉమామహేశ్వరి, అనూష, సీఆర్పీలు రైతులు పాల్గొన్నారు.

## ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం పాఠశాల తనిఖీ

మోత్కూరు, మార్చి 5 ప్రభాతవార్త;



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాలను అంచనా వేయడం లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం గురువారం మోత్కూరు మండల వనరుల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసింది. ఈ సందర్భంగా నోడల్ అధికారి టి. రవి కిరణ్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల పనితీరును సమీక్షించేందుకు ప్యానల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనిఖీ సందర్భంగా పాఠశాల పరిసరాల పరిశుభ్రత, క్రీడా కార్యక్రమాలు, లైబ్రరీ నిర్వహణ, ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్లు, ఎఫ్ఎల్ఎన్ అమలు, ఉపాధ్యాయుల హాజరు, స్టాక్ రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించినట్లు చెప్పారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ, బృందం సభ్యులు వనం వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణాదేవి, ఉపాధ్యాయులు లలిత, సౌజన్య, రాములు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలింగ బసవేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**బీబీనగర్, మార్చి 5 ప్రభాతవార్త:** మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఉత్సవాల హుండీ లెక్కింపులను గురువారం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు భాగంగా కళ్యాణ కట్నాలు రూ.34,146, హుండీల ద్వారా రూ. 7,08,875 ఆదాయం వచ్చినట్టు దేవాలయం ఈవో నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డివిజనల్ అధికారి నల్లగొండ నిఖిల్, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సందిగారి బస్వయ్య, ధర్మకర్తలు ఆలేటి బలరాం, నడికుడి వెంకటేష్, ఆల్వా గోపాల్ రెడ్డి, రాంసింగ్, పుణ్యాసింగ్, రవికుమార్, రమేష్, వీరయ్య, వాణి, ఆంజనేయులు, మల్లేష్, జయేందర్ సింగ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# ఆడపిల్లలు సామాజిక మాధ్యమాల ఉచ్చుల్లో పడవద్దు

## సూపర్వైజర్ నజీమా బేగం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 5. ప్రభాతవార్త:.** ఆడపిల్లలు చరవాణిలో వచ్చే వివిధ రకాల యాప్స్ తదితర సామాజిక మాధ్యమాల ఉచ్చుల్లో పడి మోసపోవద్దని ఐసిడిఎస్ సూపర్వైజర్ నజీమా బేగం మహమ్మద్ అన్నారు. గురువారం పట్టణంలోని గాంధీనగర్ సెంటర్ పరిధిలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ రేఖల మమత ఆదేశాల మేరకు నిర్వహించిన" బేటి బచావో "బేటి పడావో" కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో వచ్చే పలు పోస్టింగులకు ఆకర్షితులై తెలిసి తెలియని వయసులో మోసాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలు అడిగితే వెంటనే 100 కాల్ కు ఫోన్ చేయాలని బాల్య వివాహాలను అరికట్టి సరైన వయసులోనే ఆడపిల్లలకు వివాహాలు చేయాలన్నారు. ఆడపిల్లల్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని వారు చదువుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఆపదలో ఉన్న ఆడపిల్లల్ని ఆదుకోవాలన్నారు. ఆడపిల్లలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉయ్యాల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అక్రమ దత్తత నిషేధమని వారికి ఆపదకాలంలో1098,100 టోల్ ఫ్రీ నెంబర్లు వినియోగించడంతోపాటు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేసి ఆడపిల్లలు డ్రాప్స్ కాకుండా చూడాలన్నారు. అంతకుముందు సామాజిక మాధ్యమం ప్రభావంతో కలిగే పలు చెడు ప్రయోజనాలపై పై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, ఉపాధ్యాయులు సుకన్య, జ్యోతి తదితరులతో పాటు అంగన్వాడీ టీచర్లు ఎల్లమ్మ, వాణి, సైద మ్మ తదితరులున్నారు.




# హామీల అమలుకై ఐక్యంగా ఉద్యమిద్దాం

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు మాదిగ



**మిర్యాలగూడ, మార్చి 5. ప్రభాతవార్త:.** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు అయినప్పటికీ దళితులకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని వాటి అమలు కొరకు ఐక్యంగా ఉద్యమిద్దమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్) జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు మాదిగ అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దళితులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసినందుకు నిరసనగా ఈ నెల 9న జిల్లా కలెక్టరేట్ల ముందు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 30న హైదరాబాదులో నిరాహార దీక్ష కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకపంగు కాశయ్య, జిల్లా నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, లక్ష్మణ్, మధు, సర్పంచ్ కందుల సైదులు , నరేష్ ఎల్లయ్య తదితరులున్నారు.

# భారత ప్రభుత్వం అమెరికా ఒప్పందాలతో రైతులు దివాలా

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాతవార్త** భారత ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న ఒప్పందాల తో రైతులు దివాలా తీస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక సిపిఎంకార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అమెరికాతో భారత దేశం ఒప్పందం వల్ల రైతులు ఆత్మహత్యలకు దారి తీస్తుందని, ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఆయన జోస్యం చెప్పారు. అమెరికా ఇచ్చిన విత్తనాలతోనే దేశ రైతులు వ్యవసాయం చేయాల్సి వస్తుందని, రైతు ఉత్పత్తులను వారు ఇష్టారాజ్యంగా కొంటారన్నారు. అమెరికా ఉత్పత్తులను, విత్తనాలు దిగుమతి చేసుకోవాల్సి వస్తుందన్నారు. జాతీయగ్రామీణ ఉపాధి పథకం కింద 100 రోజులు గ్రామీణ వ్యవసాయ కూలీలకు పని కల్పించక పోగా క్రమక్రమంగా మోడీ నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కార్మికులు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచనున్నారని, కేంద్ర ప్రభుత్వ రైతాంగా, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 24న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవినాయక్ లు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాల నడుమ వీడుకోలు పార్టీ

**మాడుగులపల్లి, మార్చి 05 ప్రభాత వార్త**



పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో, మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వీడుకోలు పార్టీ జరుపుకున్నట్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సీ ఎచ్ వెంకటమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చక్కగా చదివి పదిలో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఎంఆర్సీ సిబ్బంది తదితరులు న్నారు.

# పల్లెకు దూరమైన పల్లె వెలుగు బస్సులు

**మాడుగులపల్లి, మార్చి 05 ప్రభాత వార్త**




తెలంగాణ ప్రభుత్వం లో, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ, మండల నియోజకవర్గం, ముఖ్యమైన కేంద్రాలలో మాత్రమే పల్లె వెలుగు బస్సులు నడుపుతున్నారని, ఉచితం ఉన్నా ప్రయోజనం సున్నా.. మాడుగులపల్లి మండలం లో దాదాపు 28 గ్రామాలున్న ప్పటికి, ఒక్క హైవే మీద ఉన్న మాడుగులపల్లి గ్రామానికి మినహా, మండలంలోని ఏ ఒక్క గ్రామానికి పల్లె వెలుగు బస్సులు వెళ్లడం లేదని,ఇటీవల కొందరు గ్రామ సర్పంచులు,భీమనపల్లి, బొమ్మకల్, ఆగమోత్కూర్, కన్నెకల్, గారకుంట పాలెం, మాచన పల్లి, దాచారం, కేశవా పురం గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే లకు,మిర్యాలగూడ, నల్లగొండ డిపో మేనేజర్లకు ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని మొర పెట్టుకున్నా,,ఇప్పటి వరకు కార్య రూపం దాల్చలేదని, అన్ని సౌకర్యాలున్న,బస్సు సర్వీసులు నడపక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా మండల కేంద్రం నుంచి రోజు ఒక్క పూట అయినా బస్సు నడపాలని లేని పక్షం లో మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యా లయాలను ముట్టడించడం జరుగుతుందని, పలుమార్లు విన్నవించుకున్న చర్యలు తీసుకోక పోవడం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మద్యం మత్తులో యువకుల హంగామా

## కారుతో బైక్‌ను ఢీకొట్టి స్థానికులపై దాడి

### ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం

### స్థానికులపై కర్రలతో దాడి చేసి కారులో పరారీ







**చిట్యాల రూరల్, మార్చి 05, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ వైపు వెళ్తున్న నెంబర్ ప్లేట్ లేని మహీంద్రా ఎక్స్యూవీ 500 కారు గుండ్రాంపల్లి గ్రామ శివారులోకి రాగానే ముందుగా వెళ్తున్న బైక్‌ను వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఇద్దరు ఉండగా అందులో ఖమ్మం జిల్లాకు చెందిన నాదెండ్ల శ్రీకాంత్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి ఆపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ప్రమాదాన్ని గమనించిన గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కారులో ఉన్న వారిని ప్రమాదం జరిగిన తీరు గురించి ప్రశ్నించేందుకు ప్రయత్నించారు. అయితే కారులో ఉన్న నలుగురు యువకులు సమాధానం చెప్పకపోవడంతో మద్యం మత్తులో ప్రశ్నించిన స్థానికులను దుర్భాషలాడుతూ వాగ్వాదానికి దిగారు. అనంతరం కర్రలతో స్థానికులపై దాడి చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనలో స్థానికులు బత్తుల మల్లేష్ గౌడ్, గోపగోని అంజయ్య, బాలగోని నరేష్, బొడిగె సైదులు కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరు కున్నారు. అయితే పోలీసులు చేరుకునేలోపే కారులో ఉన్న యువకులు కారుతో వేగంగా అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం పోలీసులు గ్రామస్తులను అడిగి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిన యువకుడిని అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన యువకుడు ఖమ్మం జిల్లాకు చెందిన నాకెళ్ల శ్రీకాంత్ గా గుర్తించారు. జాతీయ రహదారిపై మద్యం మత్తులో కారు నడిపి ప్రమాదానికి కారణమవడం, అలాగే ప్రశ్నించిన స్థానికులపై దాడి చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

## మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్ కుమార్ రెడ్డి

**నేరేడుచర్ల మార్చి 5 ప్రభాతవార్త** గర్భిణీలు బాలింతలు ప్రతినిత్యం తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి సూచించారు, ఆయనగురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం అంగన్వాడీ 1,2 కేంద్రాలలో నిర్వహించిన ఏఎల్ఎంసీ సమావేశాలను ప్రారంభించిపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం మాట్లాడుతూ మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకోవడం వల్ల తల్లి , శిశువు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు, పుట్టిన పిల్లలకు సమయానికి టీకాలు వేయించాలని తల్లులకుసూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో మాత్రమే మంచి పోషక




విలువలతో కూడిన బాలామృతం అందిస్తున్నారని, అలాగే బరువు తక్కువగా ఉన్న పిల్లల కోసం ప్రభుత్వం ప్రత్యేక పోషకాహారం అందిస్తోందని తెలిపారు. బాలింతలు ప్రతిరోజూ ఆరోగ్య లక్ష్మి కార్యక్రమానికి హాజరుకావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు మాధురి, అంగన్వాడీ టీచర్లు ప్రీతి, అన్నమ్మ, మాజీ సర్పంచ్ చింతమల్ల కోటేశ్వరమ్మ, అయిలె శ్రీను, కొండ రాము గౌడ్, బొల్లెద్దు నాగరాజు, గ్రామస్థులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# రాయితీపై గడ్డికట్టే యంత్రమును రైతుకు అందచేసిన వ్యవసాయాధికారులు

**మేళ్ళచెరువు మార్చి 05 ప్రభాతవార్త:**

స్థానిక మండల వ్యవసాయ కార్యాలయ ప్రాంగణములో గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యములో వ్యవసాయ యాంత్రీకరణ పథకములో భాగంగా 3లక్షల 71వేల 550రూపాయల విలువచేసే గడ్డికట్టే యంత్రమును 1లక్షా 85వేల 775 రూపాయల రాయితీపై వేపలమాధారం గ్రామానికి చెందిన సన్నకారు చిన్నకారు రైతు బోగాల కార్తీకరెడ్డికు వ్యవసాయాధి కారులు ఈ యంత్రమును అందచేసారు. ఈ కార్యక్రమములో వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు రవి, మండల వ్యవసాయాధికారి జాకోత్ పద్మ, సర్పంచ్లు బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, కుక్కల కనకయ్య, రైతు సంఘాల ముఖ్యులు కాకునూరు భాస్కర్రెడ్డి, భోగాల మోహనరెడ్డి, మర్రెడ్డి నరసింహారెడ్డి, క్రిష్ణారెడ్డి, పకీరారెడ్డి, బలిశెట్టి వెంకయ్య, భోగాల వీరారెడ్డి, షేక్ ఉస్మాన్తో పాటు వ్యవసాయాశాఖాసిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. మార్చి 05 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**హుజూర్ నగర్ టౌన్ మార్చి 5, ప్రభాత వార్త :** హుజూర్ నగర్ పట్టణం లోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో నిర్మించిన 2,160 మోడల్ కాలనీ సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం మోడల్ కాలనీ పనుల పరిశీలన చేసిన అనం తరం ఆయన మాట్లాడుతూ ఈ నెల రెండవ వారంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదు గా మోడల్ కాలనీ ప్రారంభిం చడానికి ఏర్పాట్లు జరుగుతు న్నాయి అన్నారు. మొత్తం మోడల్ కాలనీ అపార్ట్మెంట్ ఇండ్ల బ్లాకులు అంతర్గత రోడ్లు, సభాస్థలిని, పార్కింగ్ పరిశీలించి పెండింగ్ లో ఉన్న అన్ని పనుల ను వారంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారుల ను ఆయన ఆదేశించారు. ఈ ఇళ్ల లబ్ధి దారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండా లని, అర్హత లేని వారికి ఈ జాబితా లో పేరు ఉండకూడద ని స్పష్టం చేశారు. అర్హులైన వారికి ప్రాధా న్యం ఇచ్చే విధంగా అన్ని చర్య లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సిద్ధార్థ, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## ఎస్సై బండి మోహన్ బాబు



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 5, ప్రభాతవార్త :** విద్యార్థి, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై బండి మోహన్ బాబు అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణం లోని విజయ్ విద్యా మందిర్ (వి వి ఎమ్ )పాగంజాయి,మాదక ద్రవ్యాలు, ఇతర మత్తు పదా ర్థాల వాడకం, దుష్ఫలితాలు మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సమాజంలో యువత మత్తు పదార్థాలకు, వ్యసనాలకు లోనై ఆరోగ్యాలను జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాల వినియోగం అమ్మకం సమాజాని కి విఘాతం కలిగించే అంశమని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు సేవించిన వారి ఆరోగ్యం చెడిపోవడమే కాకుం డా, కంటి చూపు మందగించ డం, మెదడు నియంత్రణ లో లేక పోవడం వల్ల అనర్థాలు జరిగే అవకాశం ఉందన్నారు. పాఠశాల గృహాల సమీపంలో మత్తు పదార్థాలు ఉన్న, అమీనా వాటి వివరాలను టీచర్ల, తల్లిదండ్రుల ద్వారా తమకు తెలియజేయాలని అన్నారు. మద్యం మత్తు పదా ర్థాలు సాగి వాహనాలు నడప డం చట్ట ప్రకారం నేరమని అలాంటి వారికి శిక్షలు ఉంటా యన్నారు ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాల వేలంతో రూ 7,38,680 ఆదాయం

## ఎక్సైజ్ సిఐ నాగార్జున రెడ్డి



**హుజూర్ నగర్ క్రైమ్, మార్చి5, ప్రభాతవార్త:** హుజుర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన వాహనా ల వేలం లో రూ 7,38,680 ఆదాయం లభించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు . సిఐ తెలిపిన వివరాల ప్రకారం పలు ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను గురువారం స్టేషన్ ఆవరణలో వేలం వేశారు . 24 వాహనాల కు రూ 5,36,500 ధరను నిర్ణయించగా వేలంలో రూ 6,26,000 లకు బిడ్డర్లు కొనుగోలు చేశారు . దీనికి జిఎస్టీ ద్వారా మరో 1,12,680 ప్రభుత్వానికి లభించినట్లు , మొత్తం 138 శాతం ఆదిక ధరలకు రూ 7,38,680 లకు వాహనాలను వేలంలో దక్కించుకున్నారని సి ఐ నాగార్జున రెడ్డి తెలిపారు. వేలంలో ఎస్ ఐ లు ,సిబ్బంది పాల్గొన్నారు .

# హుజూర్ నగర్ వార్త

# కన్నుల పండువగా శ్రీ గోపయ్య శ్రీలక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం

**నేరేడుచర్ల మార్చి 5 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం దాసారం గ్రామంలో గురువారం శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ దేవాలయం పంచమ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగ, వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, గ్రామ పురోహితులు హరి సురేష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం మంగళ వాయిద్యం సుప్రభాత సేవ, విగ్నేశ్వర పూజ పుణ్యాహవచనము, రక్షాబంధనము, మండప ఆవాహన, సర్వతో భద్రతా మండపారాధన, బాల భోగము, నివేదన, తీర్థ ప్రసాద వినియోగములు, జపాలు, హోమములు, నరసింహ సుదర్శన సకల దేవతల మూల మంత్ర హ వనములు, పూర్ణాహుతి, పంచామృతాభిషేకము, పట్టు వస్త్రాలంకరణ అనంతరము వేదమంత్రాలతో సంప్రదాయ సిద్ధంగా తిరు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు, అనంతరం గ్రామ సర్పంచ్ చింతకుంట్ల వీరారెడ్డి పద్మ దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు, సాయంత్రం గ్రామపురవీధుల్లో ఊరేగింపు చేశారు,కళ్యాణ మహోత్సవంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# రాష్ట్ర ఎస్ సి,ఎస్ టి కమిషన్ సభ్యుడు శంకర్ కు సన్మానం

**నేరేడుచర్ల మార్చ్ 5 ప్రభాతవార్త**



నేరేడుచర్ల కు గురువారం వచ్చిన రాష్ట్ర ఎస్ సి ఎస్ టి కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ కు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు, సన్మానించిన వారిలో మాజీ డిసిసిబి డైరెక్టర్ 3 వ వార్డ్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి నియోజకవర్గ నాయకులు బి ఆర్ఎస్ రాపోలు నవీన్ కుమార్ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ హుస్సేన్ బిఆర్ ఎస్ వి నియోజకవర్గ ఇంచార్జి మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు ఇంజమూరి రాజేష్ జింకల భాస్కర్ ఎం ఆర్ పీస్ జిల్లా నాయకులు ఇంజమూరి మల్లయ్య ఇనపాలా పిచ్చిరెడ్డి అరే శ్రీకాంత్ నందిపాటి ఇందూజా అమరావరుపు రవి షేక్ నాగుల్ మీరా తదితరులు ఉన్నారు

# ఘనంగా శ్రీమహాలక్ష్మీ జయంతి ఉత్సవం

**మేళ్ళచెరువు మార్చి 05 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయములో శ్రీదేవిభూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయములో గురువారం శ్రీమహాలక్ష్మి జయంతి ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అమ్మవార్లకు పాలాభిషేకములు హారతులు దైవనామస్మరణ భజనా కార్యక్రమాలు గుడిసేవలు విశేష అర్చనలు ఆరాధనలు శాస్త్రోక్తంగా జరిగాయి. స్థానిక శ్రీషిర్డిసాయిబాబా ఆలయములో పల్లకీసేవలు అభిషేకములు అర్చనలు ఆరాధనలు హారతులు అన్నప్రసాదవితరణ దైవ నామస్మరణ భజనా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి:

**ఆలేరు, మార్చి 5, ప్రభాతవార్త:**

యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం ఆలేరు మండలంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్‌లో నిర్వహిస్తున్న వివిధ కోర్సుల గురించి ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ట్రైనర్లతో మాట్లాడి శిక్షణ పద్ధతుల గురించి వివరాలు తెలుసుకున్నారు. సెంటర్‌లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, వారు రెగ్యులర్‌గా



హాజరవుతున్నారా అని ప్రశ్నించారు. శిక్షణ పూర్తి చేసిన తర్వాత విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నారా అనే విషయాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌లో అందిస్తున్న మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్, ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, అడ్వాన్స్డ్ సిఎన్‌సి మిషనింగ్ టెక్నీషియన్ వంటి కోర్సులపై విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఐటీఐ ను కూడా సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న కోర్సుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ. ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అభ్యసించి, కొత్త ఆలోచనలతో సృజనాత్మకతను పెంపొందించుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై సర్పంచి ఫిర్యాదు....

. రాజాపేట మార్చి 5 ప్రభాతవార్త



గ్రామానికి నేనే బాస్, నేను చెప్పిందే వేదం అంటు అభివృద్ధిని అడ్డుకుంటూ, నిధుల మంజూరు కి కుంటి సాకులు చెబుతున్న పంచాయతీ కార్యదర్శి ఇంజ దేవమణి పై చర్య తీసుకుని, అక్కరకు రాణి ఆమెను తొలగించాలని కోరుతూ బేగంపేట సర్పంచి ఇండ్ల అనూష సుమన్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గురువారం రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు పత్రాన్ని అందజేసిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. 15వ ఫైనాన్స్ నిధులు 7.05 లక్షల రూపాయలు గ్రామానికి మంజూరీ కాగా పాత పాలకవర్గానికి రావలసిన డబ్బులు పోగా మిగిలిన వాటి నుండి గ్రామంలో జరిగిన పనుల మంజూరీకి నిధులు విడుదల చేయాలని అందుకోసం తీర్మానం జరగాలని పంచాయతీ కార్యదర్శి దేవమనిని తాను కోరగా నిర్లక్ష్యం సమాధానం చెబుతూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని సర్పంచి ఆరోపించారు. తాను గ్రామానికి బాస్ నని పంచాయతీ కార్యదర్శి దేవమణి చెబుతున్నట్లు సర్పంచ్ ఆరోపించారు. ఈ విషయంపై మండల పరిషత్ కార్యాలయానికి రాగా ఎంపీడీవో ఎంపీవో అందుబాటులో లేరని సర్పంచ్ చెప్పారు. జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ఆటంకం కలగకుండా చూడాలని ఇండ్ల అనూష అన్నారు.

## 40 లక్షలతో జర్మన్ టెక్నాలజీతో షెడ్ల నిర్మాణం



**యాదగిరిగుట్ట మార్చి 3 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో భక్తులు వేసవి తాపానికి గురికాకుండా ఉండేందుకు దేవస్థానం అధికారులు సరికొత్త విధానాన్ని ఉపయోగించి 40 లక్షల ఖర్చుతో జర్మనీ సాంకేతిక తను ఉపయోగించి షెడ్లను నిర్మాణం చేశారు. ఇవి టెండర్ ప్రక్రియలో భాగంగా 9 నెలలు అనుమతితో కొండపైన ఈ షెడ్లను ఏర్పాటు చేశామని దేవస్థానం అధికారులు తెలిపారు. మార్చి నుంచి జూన్ వరకు అలాగే ఈ షెడ్లను ఉంచుకొని తర్వాత కాలంలో వీటిని తొలగించే అవకాశం ఉందని దేవస్థానం అధికారులు తెలిపారు. అవసరం అనుకుంటే తర్వాత కాలంలో కూడా ఈ షెడ్లను అలాగే ఉంచుకోవచ్చని అధికారులు అంటున్నారు. ఈ షెడ్ల నిర్మాణంతో భక్తులకు వేసవికాలంలో ఎండ వేడిమి నుంచి కాపాడుతుందని అధికారులు తెలిపారు. ఈ షెడ్ల నిర్మాణంతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులు వీటి కింద సేద తీర్చుకునే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ఈ చెట్ల నిర్మాణం ద్వారా చాలామంది భక్తులకు సేద తీర్చుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు



## ఐదుగురు సభ్యులతో సమన్వయ కమిటీ...

రాజాపేట, మార్చి 5 ప్రభాతవార్త

మండలం నమిల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. ఇటీవల సర్పంచి పులి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ చెల్లనేరదంటూ మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ చేసిన ప్రకటనతో దుమారం లేచింది. దీంతో జిల్లా పార్టీ అధ్యక్షులు అయిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వద్దకు పంచాయతీ చేరింది. ఎందుకురా జిల్లా అధ్యక్షుడు సూచనల మేరకు నమిల గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సమావేశం జరగగా మండలంలోని పలువురు పార్టీ పెద్దలు హాజరయ్యారు. వాదోపవాదాలు దూషణల మధ్య సమావేశం కొనసాగింది. పెట్టకేలకు ఐదుగురు సభ్యుల సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల జరిగిన గ్రామ శాఖ పక్కకు పెట్టాలని పక్షం రోజుల్లో సమన్వయ కమిటీ చేసిన నిర్ణయం మేరకు నడుచుకోవాలని తీర్మానించుకున్నారు. దీంతో నమిల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న విభేదాలు బహిర్గతమైన వర్గాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

## కలెక్టర్‌ను కలిసిన చైర్మన్

ఆలేరు, మార్చి 5, ప్రభాతవార్త :



ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి గురువారం వచ్చిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ హోదాలో తొలిసారిగా ఆలేరు వచ్చిన అనురాగ్ జయంతిని మున్సిపల్ ప్రజల తరఫున చైర్మన్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ తహసీల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఆర్ పి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో విశేష పూజలు

యాదగిరిగుట్ట మార్చ్01 (ప్రభాతవార్త ):



యాదగిరిగుట్ట లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో విశేష పూజలను గురువారంఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు నిత్య కళ్యాణం శాశ్వత పూజలను కుంకుమార్చనలు అర్చనలు సహస్రనామార్చనలు వంటి విశేష పూజలను ఆలయ అర్చకులు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్ల ను ఉద యం పంచామృతాలతో అభి షేకంచి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శోభాయ మానంగా అలంకరించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ను ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేసి నిత్య కళ్యాణం పూర్తి చేశారు. ఈ నిత్య కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాసచార్యులు శ్రీనాథ్ ఆధ్వర్యంలో వజ్జల లక్ష్మణా చార్యులు అరుణ్ కుమార్ ఆచార్యులు అధికా రులు ఆలయ ఏఈఓ రఘు, సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట




## తోటి స్నేహితుల ఆర్థిక సాయం



,రాజాపేట, మార్చి 5 ప్రభాతవా

ర్తాజాపేట మండలంలోని సింగారం గ్రామానికి చెందిన రేగొండ వరదరాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం విషయం తెలుసుకున్న రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988 89 బ్యాచ్ కు చెందిన బ్యాచ్ పూర్వ విద్యార్థులు తోటి మిత్రుని కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్, సర్పంచ్ కొండా ప్రమీలపాండరి, మాజీ సర్పంచ్ కర్ల కరుణాకర్ రెడ్డి, నాయకులు కడవెరుగు శ్రీశైలం, జాప నర్సింలు, బాల నరసయ్య, ఎరువ సత్తిరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. తోటి స్నేహితుని కుటుంబానికి భరోసానిచ్చి ఆదర్శంగా నిలిచారు.

## ఎస్ ఎస్ సి పరీక్షలకు మూడు పరీక్ష కేంద్రాలు

రాజాపేట, మార్చి 5 ప్రభాతవా

ఈనెల 14వ తేదీ నుండి వచ్చే నెల ఏప్రిల్ 13వ తేదీ వరకు ఎస్ఎస్సి పరీక్షలు జరగనున్నట్లు రాజపేట మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలలో 520 మంది హాజరు కానున్నారని మండల విద్యాధికారి చందా రమేష్ తెలిపారు. గురువారం ఆయన వివరాలు చెప్పారు. మండలంలో 12 ఉన్నత పాఠశాలలు, యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయపల్లి, గురుకుల పాఠశాల, రెండు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు మూడు పరీక్ష కేంద్రాలైన రఘునాథపురం రాజపేట ఉన్నత పాఠశాల రాజపేట బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు. 7 పరీక్ష పత్రాలు ఉంటాయని తెలిపారు రాజపేట ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 210 బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 190 రఘునాథపురం ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 120 మంది పరీక్షలకు హాజరు అవుతారని పరీక్షల సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లోకి ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మంచినీటి సదుపాయం మెడికల్ ఏర్పాట్లు చేయనున్నట్లు ఎంఈఓ చెప్పారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల బహుకరణ

తుర్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులతో పాటు, రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు సాదుల్లా టీం ఆఫ్ సర్వీస్ ద్వారా పరీక్ష ప్యాడులను బహుకరించారు .ఈ సందర్భంగా సాదుల్లా మాట్లాడుతూ ఏప్రిల్ 10 నుండి జరిగే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి బాగా చదివి 100 ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి. అధ్యాపక బృందం సాదుల్లా టీం సభ్యులు నాగపురి సాయిరాం అసిఫ్ బాల శంకర్ సాయి వంశీ లోకేష్ ,విద్యార్థులు పాల్గొన్నారు

## నాలుగో వార్డ్ లో ఎమ్మెల్యే సహకారంతో అంగన్వాడి భవనాన్ని నిర్మాణానికి కృషి.

*తిరుమలగిరి మార్చి 5 ప్రభాతవార్త.*

నాలుగో వార్డు లో అంగన్వాడీ భవనాన్ని నిర్మించడానికి ఎమ్మెల్యే సహకారంతో ఈ వార్డులో భవన నిర్మాణానికి కృషి చేస్తానని 4 వార్డు ఇంచార్జీ ముద్రబోయిన పూలమ్మ ఉప్పలయ్య అన్నారు. గురువారం నాడు అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి ఆమె మాట్లాడుతూ. తుంగతుర్తి



నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలు ఆశీస్సులతో 4 వార్డు లో అంగన్వాడీ భవనాన్ని నిర్మించడానికి ఎమ్మెల్యే సహకారం నిర్మాణానికి కృషి చేస్తామని ఆమె అన్నారు స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో గడిపి కాంగ్రెస్ ప్రభుత్వానికి పిల్లల చదువుల పట్ల చిత్తశుద్ధి ఉందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అంగన్వాడీల పై మరియు మహిళల అభివృద్ధి కి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పిల్లలకు పోషక ఆహారం అందిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పిల్లలు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేసి సెంటర్ లో సమస్యలను పరిష్కరిస్తానని తన వంతుగా 2 ఫ్యాన్లు అందజేస్తానని తను ఎన్నికల క్షేత్రం లో ఓడిన ప్రజా క్షేత్రంలో సేవను చేస్తాను అని మాట ఇచ్చారు ఈ సందర్భంగా అంగన్వాడీ నిర్వాహకురాలు గిలకత్తుల కవిత , ఆయా రాములమ్మ కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకురాలు ఏనగందుల శోభా, ముద్దంగుల యాదగిరి, సంపంగి సారయ్య, ముద్రబోయిన అనిల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర కుంట కట్ట బావిని బాగు చేయాలని తాసిల్దార్ కు వినతి.

*తిరుమలగిరి మార్చి 5 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎర్రకుంట కట్టకు ఆనుకుని ఉన్న



బావి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్నందున శుక్రవారం నాడు జనసేన పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి కోఆర్డినేటర్ మేకల సతీష్ రెడ్డి ఆదేశానుసారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎర్రకుంట కట్టను ఆనుకొని ఉన్న బావి దరి కూలి కట్ట ప్రమాద అంచులో ఉన్నది అటు నుంచి పోయే రైతులకు కూలీలకు చాలా ప్రమాదంగా మారింది ఇది పరిశీలించిన మండల కేంద్రంలోని జనసేన పార్టీ నాయకులు మండల తాసిల్దార్ హరిప్రసాద్ కు వినతి పత్రం ఇచ్చారు ప్రమాదాలు జరగకుండా త్వరలో బాగు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్ మండల నాయకులు గిలకత్తుల వెంకన్న గౌడ్ మరియు గంట లక్ష్మణ్ పాల్గొన్నారు.

## లోయపల్లి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*జాజిరెడ్డిగూడెం మార్చి 05 (ప్రభాత వార్త):*

లోయపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో స్వపరిపాలన



దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోయపల్లి గ్రామ సర్పంచ్ వల్లపు గంగయ్య పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ బాధ్యతలను స్వీకరించి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఉపసర్పంచ్ సంజీవ, ఏఏపీసీ చైర్మన్ సరస్వతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంట ఎల్లయ్యతో పాటు ఉపాధ్యాయులు కోమిరిశెట్టి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం

*జాజిరెడ్డిగూడెం మార్చి 05 (ప్రభాత వార్త)*

: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వంద రోజుల కార్యక్రమంలో భాగంగా అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ మాట్లాడుతూ ప్రత్యేక నిపుణులైన వైద్య బృందం ద్వారా ఆరోగ్య శిబిరం నిర్వహించి వివిధ రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సంఘ బంధం మహిళా సభ్యుల ఆరోగ్య వివరాలను సేకరించి వారికి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, స్త్రీల వైద్య నిపుణురాలు, పిల్లల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు పాల్గొని మొత్తం 280 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆయేషా, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ అరుణ్ నాయక్, డాక్టర్ నిఖిల్ గూడపూరి, డాక్టర్ ఏ శాలిని, డాక్టర్ హరిప్రియ, సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, నర్సింగ్ ఆఫీసర్లు సునీత, మాధవి, కళమ్మ, వీరయ్య,ఎం పిహెచ్ ఎస్ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రీ సర్వే తో భూములు శాశ్వత పరిష్కారం తహసీల్దార్ శ్రీనివాసరావు

*నూతనకల్... మార్చి 05 ప్రభాతవార్త..*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వేతో భూములకు శాశ్వత పరిష్కారం చేకూరుతుందని తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు గురువారం తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రి సర్వేతో గ్రామాలలో ఉన్న అన్ని భూములకు సర్వే చేసి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించవచ్చని తెలిపారు సర్వే చేసిన రైతులకు భారతి చట్టం ప్రకారం భూ ఆధార్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు మండలంలో రి సర్వే చేయుటకు నూతనకల్. గుండ్ల సింగారం . పెద్దనేమిలా ఎర్ర పహాడ్



ఎడవెల్లి దిర్శన పల్లి చిల్పకుంట్ల మిర్యాల మాచినపల్లి గ్రామాలను మొదటి విడతగా ఎంపిక చేసినట్లు వారు తెలిపారు కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*తుంగతుర్తి . మార్చి 5. ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర బాలికల పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు.



విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా వివిధ పాత్రలను పోషించి పలువురిని ఆకర్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, కవిత ఉపాధ్యాయులు కృష్ణవేణి , భాస్కర్ ,సహదేవ్ ,రాజన్న ,నవీన్ ,ప్రసాద్ ,యాకయ్య ,రాజు ,మధుకర్ ,సునీత ,మహేష్ ,మోనిక ,రమాదేవి ,లావణ్య తదితరులు పాల్గొన్నారు

## వాహనాల వేలంపాట

*తుంగతుర్తి . మార్చి 5. ప్రభాతవార్త*



ఎక్సైజ్ క్రైమ్ కేసులలో పట్టుబడిన వివిధ రకాల వాహనాలకు ఈనెల 7న ఉదయం 11.00 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు వాహనాల వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు ఈ వేలం పాటలో పాల్గొను వారు వాహనాలకు నిర్ణయించిన ధరలో 50!! చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

*మద్దిరాల మార్చి05 ప్రభాత వార్త:*

ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలించినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వీరన్న తెలిపారు. మండల పరిధిలోని ముకుందపురం గ్రామానికి చెందిన భూదారపు ఉపేందర్ అనే వ్యక్తి తన సొంత ట్రాక్టర్ తో గురువారం నాడు ఉదయం 8 గంటల సమయంలో పాలేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ముకుందపురం నుండి మద్దిరాలకు ఇసుక తరలిస్తుండగా ముకుందపురం గ్రామం వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వఅనుమతి తీసుకొని ఇసుక తరలించాలని అనుమతి లేకుండా ఇసుక ట్రాక్టర్లు నడిపినట్లయితే చట్టపరంగాచర్య తీసుకోబడుతుందని అన్నారు



# దేశీయ విత్తనాలతో వ్యవసాయ సాగు లాభదాయకం

చౌటుప్పల్, మార్చి 5 ప్రభాతవా

దేశీయ విత్తనాలను రైతులు ఉపయోగించుకొని సేంద్రియ ఎరువులను ఉపయోగించి వ్యవసాయ సాగు చేయాలని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి రైతులను కోరారు. చౌటుప్పల్ రైతు వేదిక నందు రైతులకు ప్రకృతి వ్యవసాయం (నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్)మీద గురువారం అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమారులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్యాంసుందర్ గారు మాట్లాడుతూ రైతులందరూ వాడే విత్తనాలు దేశ విత్తనాలను సేకరించి వాటిని ఉపయోగించాలని, సేంద్రియ పద్ధతిలో ఒక ఒక రైతు 10 గుంటలైన తన ఇంటికి సరిపడా వరి ధాన్యాన్ని పండించవలసిందిగా కోరారు. పెట్టుబడికి



సంబంధించి ఇతర రసాయనాల మీద ఆధారపడకుండా, జీవామృతం ఘన జీవామృతం రైతులే తయారు చేసుకుని వాడవల్సిందిగా కోరారు. రైతులు యూరియా వాడకం తగ్గించి దాని బదులు వేపపిండి వాడడం వలన వరి పైరు కంకులు మొత్తం ఒకేసారి రావడం, చీడ పీడల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ పావని మాట్లాడుతూ రైతులందరూ పూర్వ పద్ధతులు అనుసరించి వ్యవసాయం చేయాలని కోరారు. వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ మాట్లాడుతూ తంగడపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకొని రైతులందరూ సేంద్రీయ



పద్ధతులను అనుసరించాలని కోరారు. పెద్ద కొండూరు గ్రామానికి సంబంధించిన వాకిటి రజిత రైతు గత పది సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఆమె రైతులతో తన అనుభవాన్ని పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు భూసార పరీక్ష పత్రాలు మున్సిపాలిటీ చైర్మన్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, ఆలే శ్రీలత చిరంజీవి, తంగడపల్లి గ్రామ రైతులు , కృషి సఖీస్, వ్యవసాయవిస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ కే ఉచిత కంటి వైద్య శిబిరం

మునగాల, మార్చి 5, ప్రభాతవార్త

:ప్రజాసేవకై ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు సర్పంచ్ కొంచెం ఇందిరా నరసయ్య అన్నారు. మండల పరిధిలోని నర్సింహుల గూడెం గ్రామం లో సిపిఎం పార్టీ గ్రామశాఖ, గ్రామ పాలక వర్గం ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యక్ష నిర్వహించామన్నారు. ఈ క్యాంపు లో 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించిగా 20మందికి కంటి ఆపరేషన్లు చేయాల్సి ఉందన్నారు. గ్రామంలో ప్రజాసేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయనిఅన్నారు. ప్రజాసేవ కు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు .ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, సిపిఎంపార్టీ గ్రామశాఖకార్యదర్శి, కొండారెడ్డి జిల్లా



కమిటిసభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి, కోట గోపి, నర్సయ్య, వెంకటరెడ్డి పెద్దలు, మహిళలు, వృద్ధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

రాజాపేట, మార్చి 5 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు మార్క నర్సింలు (44) తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో అతనికి వెన్నుపూసకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ముందుగా భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ సుప్రజ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నర్సింలుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పిల్లలకు ఇంకా వివాహాలు జరగలేదు. పేద కుటుంబానికి చెందిన ఆయన చికిత్స కోసం ప్రభుత్వ సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఇష్టపడి చదివి మంచి విజయాలు సాధించాలి :గొల్లపల్లి

రాజాపేట మార్చి 5 ప్రభాతవార్త

విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి విజయాలు సాధించాలని సెయింట్ జెకారియా స్కూల్, జాల కరెస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి అన్నారు. గురువారం స్కూల్ లో ఏర్పాటుచేసిన ఎస్ఎస్సి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు పాఠశాలలో చదువుతోపాటు క్రమశిక్షణ, విలువలు వంటి అనేక అంశాలను నేర్చుకుంటారన్నారు. జీవితంలో విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి స్థిరపడాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు కల్చరల్ ఆక్టివిటీస్ తో అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ మన్నె వినయ్ కుమార్, టీచర్స్ భగత్ సింగ్, యాకుబ్, నాగేందర్ రెడ్డి, కృష్ణ భాయి,



నాగేశ్వర్, రాధిక శ్రీనివాసులు కళ్యాణి ,అశోక్ పల్లవి సౌజన్య రమ్య శిరీష హేమలత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు అలరించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## చౌటుప్పల్ వార్త



## ఫోటో గ్రాఫర్స్ మండల అధ్యక్షుడిగా సాయి గౌడ్

సంస్థాన్ నారాయణపురం, మార్చి 5 ప్రభాతవా

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా గంగాపురం సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మందుగుల సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా ఉదావత్ దినేష్, కోశాధికారిగా నీళ్ల శివ, ప్రచార కార్యదర్శిగా నూతి సైదులు, సహాయ కార్యదర్శిగా నీళ్ల కిరణ్, చిలివేర్ శేఖర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఆధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, ఎస్కె పాషా, కొండ శ్రీకాంత్, ఒరుగంటి లింగస్వామి, అలాగే ఫోటో గ్రాఫర్స్ నీళ్ల రాజు గౌడ్, వంగరి సాయి, బొంగు మధు, మొగిలిపాక రఘుపతి పాల్గొన్నారు.

## సహకార శాఖ కార్యదర్శి కె. సురేందర్ మోహన్ ను కలిసిన ఎన్నపల్లి

చౌటుప్పల్, మార్చి 5 ప్రభాతవా



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ కార్యదర్శి కే సురేంద్రమోహన్ ను గురువారం ఆరుగురం గ్రామ సర్పంచ్ ఎన్నపల్లి ధనలక్ష్మి వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధికి, గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దడానికి అవసరమైన సహకారం అందించవలసిందిగా కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఐలయ్య



సంస్థాన్ నారాయణపురం, మార్చి 5 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ హైదరాబాద్ అసెంబ్లీలో కలిశారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజ్యసభ అభ్యర్థులు అభిషేక్ మహాన్వి వ్నె నరేందర్ రెడ్డి లకు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు. రాజ్యసభ సభ్యులుగా వ్నె నరేందర్ రెడ్డి, అభిషేక్ మాన్వి ఎంపిక పట్ల ఐలయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ సీజ్

కల్లూరు, మార్చి 05, ప్రభాతవా ర్త

కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామ శివారు ఇసుక లోడుతో వచ్చిన స్వరాజ్ ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు ఎస్ఐ హరిత తెలిపారు. స్వరాజ్ ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ కొంగల దాసు ను అదుపులో తీసుకొని చేసిన కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తిరువూరు మండలం ఎన్టీఆర్ జిల్లా చింతలపాడు కు చెందిన వారు ఆంధ్ర సరిహద్దులో ఉన్న కల్లూరు కి తీసుకొని వెళ్తే అదనపు ఆదాయం వస్తుందని వారు వచ్చినట్లు సమాచారం మేరకు అదుపులో తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని, ఎలాంటి అనుమతి లేకుండా ఆంధ్ర సరిహద్దు నుండి తెలంగాణకు ఇసుక అమ్మకాలు చేసినట్లయితే ఎలాంటి వారినైనా వదిలేయటం లేదని ఎస్ఐ పేర్కొన్నారు.

## వివాదాల పైన ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

### ఎమ్మెల్యేని తీవ్రంగా విమర్శించిన మాజీ మార్కెట్ చైర్మన్

**మోత్కూర్ రూరల్ మార్చి 5ప్రభాతవార్త** మోత్కూర్ మరియు తిరుమలగిరి మున్సిపాలిటీలలో బి ఆర్ఎస్ పార్టీ కట్టిన బ్యానర్లను తొలగించి వివాదాల సృష్టిస్తున్న ఎమ్మెల్యే మందుల సామెల్ కు అభివృద్ధిపై లేదని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకు బు రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 620 ఇండ్లు మరియు మండలంలో 1500 నిషేధిత జాబితాలో ఉండి పేద కుటుంబాలకు తీవ్రంగా అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మున్సిపాలిటీ ఎన్నికల్లో నిషేదిత జాబితాలను నుండి తొలగిస్తానని మాట ఇచ్చి తప్పించుకున్న ఎమ్మెల్యే మందుల సామిల్ బి ఆర్ఎస్ పార్టీ కట్టిన బ్యానర్లను తొలగించి వివాదాలు సృష్టించి బి ఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టి బెదిరిస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు, తులం బంగారం పెన్షన్లు పెంచకపోయినా అభివృద్ధిపై దృష్టి సారించి గొడవలు సృష్టించవద్దని హితావు పలికారు. ఇచ్చినా హామీలు నెరవేర్చకుండా కార్యకర్తలను రెచ్చగొడుతున్నారనని తీవ్రంగా విమర్శించాడు.

## ఘనంగా బంజారా హోలీ వేడుకలు.

**మఠంపల్లి. మార్చి 05 ప్రభాతవార్త:**

మండలంలోని ఉమ్మడి బిల్యా నాయక్ తండలో బంజారా హోలీ వేడుకలను గిరిజన సోదరులు ఘనంగా జరుపుకున్నారు చుట్టుపక్కల తండాల నుండి ఈ వేడుకలను తిలకించేందుకు వందలాదిగా గిరిజనులు తరలివచ్చారు సాంప్రదాయ నృత్యాలతో యువతి యువకులు అందరిని అలరించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హుజూర్నగర్ సిఐ జి చరమందరాజు హుజూర్నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీ మఠంపల్లి మండల అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బంజారాలంటే ప్రకృతి ప్రేమికులని ప్రకృతిని దైవదూతలుగా ఆరాధించేవారని కొనియాడారు తరతరాలుగా ఈ హోలీ పండుగను ఆధ్యాత్మికంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని హోలీ నిర్వహణ కమిటీ పెద్దలు అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో సముచిత స్థానం

**మఠంపల్లి. మార్చి 05 ప్రభాతవార్త:**



విద్యతోనే సమాజంలో సముచిత స్థానం లభిస్తుందని హుజూర్నగర్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ అన్నారు గురువారం మఠంపల్లి మండల కేంద్రం లోని వివి ఉన్నత పాఠశాల 60 వసంతాల వేడుకల్లో భాగంగా పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో 60ఏళ్ల క్రితమే విద్యాలయాన్ని స్థాపించి విలువలతో కూడిన విద్యను అందించడం అభినందనీయమన్నారు. ఇక్కడ విద్యను అభ్యసించిన అనేక మంది దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడినట్లు చెప్పారు. తాను ఇక్కడే చదివి ఉన్నత స్థానానికి ఎదిగినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు బ్రదర్ వినోద్ రెడ్డి, పారిశ్రామికవేత్త కండె వెంకటేశ్వర్లు, పీఆర్ ఏ ఈఈ భూక్య మోనిక, ఉప ప్రధానోపాధ్యాయుడు బ్రదర్ ప్రదీప్ కుమార్ తదితరులు మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి.

## ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, తెలంగాణ ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు) పాలసీపై ఒకరోజు అవగాహన కార్యక్రమం గురువారం ములుగు మండల సమాఖ్య భవన్‌లో నిర్వహించినట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ. సిద్ధార్థ రెడ్డి తెలిపారు. ర్యాంప్–ఇడిసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి ద్వారా విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు సృష్టించడమే లక్ష్యమన్నారు. దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో ఎంఎస్ఎంఈల పాత్రను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. స్వయం సహాయక సంఘాలను ఎంఎస్ఎంఈలుగా రూపాంతరం చేయడానికి ఎండ్‌టుఎండ్ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రాంతంలో సమానంగా పరిశ్రమలు అభివృద్ధి చెందేలా ఎంఎస్ఎంఈల సంఖ్యను పెంచడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, రాయితీలు అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఈడీసీ మేనేజర్ విక్రమ్, అసిస్టెంట్ మేనేజర్ భూక్య శ్రీకాంత్, ఏపీఎం శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలకు అంజుమన్ కమిటీ చేయూత

### విద్యార్థుల సౌకర్యార్థం ఫ్యాన్లు, లైట్లు అందజేత విద్యతోనే భవిష్యత్తు వెలుగొందుతుందని ప్రముఖ న్యాయవాది ఎం. ఎ రహీమ్




**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమీన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఫ్యాన్లు, లైట్లు ఇతర విద్యుత్ పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిటీ అధ్యక్షు లు ఎంఏ రహీం హాజరై విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజుమన్ ఇస్లా హుల్ ముస్లిమీన్ కమిటీ పేద, మైనార్టీ విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోని యువతకు విద్యలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించి వారి విద్యా పనితీరును మెరుగు పరచడమే కమిటీ లక్ష్యమని చెప్పారు. విద్యార్థులు సౌకర్యాల లేమితో చదువులో వెనుకబడకూడదనే ఉద్దేశంతో విద్యా సామగ్రి ,అవసరమైన వస్తువులను అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు హాస్టల్‌లో అందిస్తున్న సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవాలని, ఉపాధ్యాయులు అందించే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య అనేది జీవితంలో ఏ లక్ష్యాన్నైనా సాధించగల శక్తివంతమైన ఆయుధం అని ఆయన పేర్కొన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమను తాము తక్కువగా భావించకుండా, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులతో పోటీ పడే స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు. అలాగే విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టెలివిజన్‌లకు దూరంగా ఉండి చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కష్టపడి అంకితభావంతో చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమీన్ ఉపాధ్యక్షుడు ఖవాజా బషీరుద్దీన్, ముహమ్మద్ షరీఫ్, షేక్ హమీద్ పాషా, అజీజ్ హుస్సేన్ ఫరూక్, నాయకులు అబిద్ అలీ, అమీన్ మెమన్, షుజావుద్దీన్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదకు వినూత్న పరిష్కారం

### చింపాంజీ వేషాల్లో సర్పంచ్ , ఉప సర్పంచ్.. కోతులకు బెడద కు చెక్!



**గుండాల, మార్చి 05 ప్రభాతవార్త:** గుండాల మండలం వెల్మజాల గ్రామంలో కోతుల బెడదకు అడ్డుకట్ట వేయడానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం వినూత్న ప్రయోగం చేపట్టింది. చింపాంజీ వేషాలు ధరించి కోతులను తరిమే కార్యక్రమాన్ని సర్పంచ్, ఉప సర్పంచ్ స్వయంగా చేపట్టడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో వేల సంఖ్యలో సంచరిస్తున్న కోతులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను అపహరించడం, మహిళలు, వృద్ధులను భయపెట్టడం, కొన్నిసార్లు రక్కి గాయపరిచిన ఘటనలు చోటుచేసుకోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రత్యేకంగా సమావేశమై వినూత్న పరిష్కారం అన్వేషించింది. ఈ క్రమంలో సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీనుకు వచ్చిన ఆలోచన మేరకు చింపాంజీ మాస్కులు తెప్పించి కోతులను తరిమే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను, ఉప సర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్‌తో పాటు వార్డు సభ్యులు చింపాంజీ వేషధారణలో గ్రామంలోని వివిధ కాలనీల్లో తిరుగుతూ కోతులను తరిమే ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కువగా కోతులు సంచరించే ప్రాంతాల్లో పరుగులు పెడుతూ, హావభావాలతో కోతులను భయ పెడుతున్నారు. ఈ చర్యతో కోతులు తాత్కాలికంగా భయంతో పారి పోతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. వేషధారణ కొంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేశామని సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను తెలిపారు. కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఇప్పటికే విజ్ఞప్తి చేసినట్లు ఉప సర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్ వెల్లడించారు. గ్రామంలో అమలు చేసిన ఈ వినూత్న ప్రయోగంపై ప్రజలు అభినందనలు తెలుపుతూ ఐడియా అదుర్స్ అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. .

## సమాజంలో ప్రతి ఒక్కరు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**చింతలపాలెం ( ప్రభాతవార్త ) మార్చి 5:** సమాజంలో ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని దారుల్ హిదాయా ఫౌండేషన్ చైర్మన్ షేక్ హఫీజ్ అల్లాభక్షు అన్నారు. గురువారం మండలంలోని చింత్రియాల గ్రామంలో నూతనముగా బోరు వేయించి, నిర్మాణం చేసిన ట్యాంకును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం మజీద్ లో నీటి కొరత ఉందని మజీద్ పెద్దలు తెలిపినారన్నారు. ఈ క్రమంలో దారుల్ హిదాయా ఫౌండేషన్ సహాయంతో హైదరాబద్ నగరంలో ఉంటున్నటువంటి మహ్మద్ ఉమర్ సాహెబ్ హాజిరా బేగం ( భార్య భర్త ) లకు సమాచారం చేరవేయడంతో వారు సహృదయంతో ముందుకు వచ్చి మరణించిన వారి బంధువులు అయినటువంటి షేక్ హైదర్ హలీమా బేగంభార్య భర్త ) వారి జ్ఞాపకార్ధంగా, బోరు వేయించి, ట్యాంకు ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఇదే కాకుండా దారుల్ హీదాయా ఫౌండేషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, సమస్య ఉందని తెలియజేస్తే సమస్య పరిష్కరినికి కృషి చేస్తామని తెలిపారు. పేదింటి ఆడ బిడ్డల పెండ్లిలకు, చదువులకు ఇలా అన్ని విషయాల్లో మా ఫౌండేషన్ ముందుంటుందని తెలిపారు. నీటి సమస్యను తీర్చినందుకు గాను ఫౌండేషన్ చైర్మన్ కు, బోరు వేయించిన దాతకు గ్రామస్తులు, అన్ని వర్గాల వారు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కరీమ్, నబి సాహెబ్, ఉంగరాల సైదా, సలోమాన్, ఆరోన్, యెహోన్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 5, ప్రభాతవార్త :** వేసవికాలం ప్రారంభమైనందున పట్టణంలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీలో అధికారులు మున్సిపల్ సిబ్బంది తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణం లో మంచినీటి ఎద్దడి ఉన్న ప్రాంతా లలో గుర్తించి అవసరమైన చోట ప్రత్యేక పైపులైన్ నిర్మాణంతో సమస్య ను పరిష్కరించాలన్నా రు. పట్టణంలోని అన్నీ వార్డ్ ల ప్రజలకు వేసవిలో తాగునీరు అందించేందుకు ఎలాంటి ఇబ్బం దు లేకుండా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నీరును ఇంటింటికి సరఫరా చేయాలని ఈ విషయం లో మిషన్ భగీరథ మున్సిపల్ వాటర్ అధికారులు సమన్వ యం తో పనిచేసి నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశం లో వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివా స్, ఫ్లోర్ లీడర్ కోతి సంప త్ రెడ్డి, ఏ ఈ వినోద్ కుమార్, కౌన్సిలర్లు అట్లూరి మంజుల, దొంతి రెడ్డి పద్మ, కోల ఉదయ భాను, దగ్గుబాటి కవిత, వల్లపు దాసు కృష్ణ, బొల్లెద్దు ధనమ్మ, సులువ నాగలక్ష్మి, నాగమణి, అమరబోయిన ఊహ, కే.చంటి, ఎడ్ల విజయ్ సైదులు నందిగామ శ్రీనివాస్ విజయ్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి ఉగాది లోపు గృహప్రవేశాలు చేయాలి
## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

*తిప్పర్తి మార్చి 5 ప్రభాతవార్త*

నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి ఉగాది పండుగకు ముందే పూర్తిచేసుకుని గృహప్రవేశాలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ లబ్ధిదారులకు సూచించారు. గురువారం తిప్పర్తి మండలం, శిలార్మియా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు . పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పేద ప్రజలకు స్వంత గృహాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని , ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల రూపాయల సహాయంతో లబ్ధిదారులు తమ ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారు రాయి కరుణమ్మ ఇంటికి వెళ్లి ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చు అయిందని అడిగారు.అప్పులు తీసుకుని ఇళ్లు కట్టుకోవద్దని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని నిర్మాణాలను పూర్తిచేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. గ్రామాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో మురుగు, చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని,ప్రైవేట్ స్థలాల్లో చెత్త వేస్తే సంబంధిత వ్యక్తులకు వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని, ఊరి అవతల చెత్త నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ,గ్రామాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా అధికారులతో కలిసి సహకరించాలని కోరారు ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో జానయ్య ,హౌసింగ్ ఏఈ జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్2026

*నల్గొండ టౌన్ ఫిబ్రవరి 05, ప్రభాత వార్త:*

నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో గురువారం వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్2026 కళాశాల ప్రిన్సిపల్, జిల్లా వికసిత్ యూత్ పార్లమెంట్ చైర్మన్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం రమణారెడ్డి, జ్యూరీ మెంబెర్స్ రిటైర్డ్ ప్రిన్సిపల్ భగవంత్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ శీలం యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ మంజుల చకీలం, కన్స్యూమర్ ఫోరం అధ్యక్షులు గురవయ్య, పర్యావరణ శాస్త్రవేత్త సురేష్ గుప్తా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్2026 ను ప్రారంభించారు.మహాత్మా గాంధీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ప్రజలు ముఖ్యంగా యువత భాగస్వామ్యం కావాలని అన్నారు.ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. వికసిత్ భారత దేశంగా2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే యువత ఆలోచనలతో ముందు కొనసాగాలని సదుద్దేశంతో జిల్లా స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో అసెంబ్లీలో, జాతీయ స్థాయిలో పార్లమెంటులో చర్చించే అవకాశంతో పాటు యువత ఆలోచనలతో వికసిత్ భారత్ సాధించాలని అనే లక్ష్యంతో కొనసాగుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ నోడల్ కోఆర్డినేటర్ కోటయ్య మాట్లాడుతూ.. యూత్ పార్లమెంట్ లో విద్యార్థులు యువకులు పాల్గొని ఈ ఏడాది జిల్లా స్థాయి పోటీ అంశం అయిన (50 సంవత్సరాలకు ముందుగా అత్యవసర పరిస్థితి: భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు)ఈ అంశంపై 3 నిమిషాలు ప్రసంగించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జ్యూరీ మెంబెర్స్ ద్వారా సెలెక్ట్ చేసి రాష్ట్ర అసెంబ్లీకి పంపించామన్నారు . ఈ వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్లో పాల్గొన్న విద్యార్థులకు మరియు యువకులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు.రాష్ట్ర అసెంబ్లీ నుంచి కూడా పార్లమెంట్ కు ఎంపిక చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పరంగి రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్. కోటయ్య, డాక్టర్ బొజ్జా అనిల్ కుమార్, డాక్టర్ ఆదె మల్లేశం, కంబాలపల్లి శివరాణి, మందా సావిత్రి, అంకూస్, నాగరాజు మరియు పార్టిసిపేషన్స్ బోధన బోధ నేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# భువనగిరిలో పేద ముస్లిం కుటుంబాలకు 'రంజాన్ కానుక'

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని భువనగిరి పట్టణం, మండల పరిధిలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పేరుతో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన మేరాజ్ గ్రూప్ సౌజన్యంతో సుమారు రూ.3 లక్షల విలువైన నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు 20 మంది పేద కుటుంబాలకు నగదు సహాయం అందజేశారు.జిల్లా కేంద్రంలోని ఇస్లాంపూర్ మసీదు వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, వక్ఫ్ బోర్డు అధికార సభ్యుడు ఎండి ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ కలెక్టర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, తహసీల్దార్ సేకూరి జగన్, ప్రముఖ అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి, మోలానా బఖియతుల్లాహ్ పాల్గొని పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇలాంటి సహాయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సేవా కార్యక్రమాలు చేపడుతున్న మేరాజ్ గ్రూప్ అధినేత నదీమ్ ఖాన్తో పాటు స్వచ్ఛందంగా పేదలకు సహాయం చేస్తున్న ఇంతియాజ్ అహ్మద్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి సంవత్సరం నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న మేరాజ్ గ్రూప్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల మాట్లాడుతూ జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ సామాజిక సేవలో ముందు వరుసలో నిలవడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దాతలు రయీాద్ ఖాన్, ఉబయ్ ఖాన్, మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ రఫీఖ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రాన్ హుస్సేన్, కార్యదర్శి సయ్యద్ రేయ్యాన్, అదిల్ వసీమ్, ఎండి మొఖ్తార్ అహ్మద్, రిదా మరియం, నాజ్, రషీద్ వసీమ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎండల్లో ఎండిపోతున్న చిరు బతుకులు.

### చిన్న గుడారాలే వీరికి దిక్కు.

### నీడ లేక, గల్లా నిండక ఆగమవుతున్న కుటుంబాలు.

### వెండింగ్ జోన్లను ఏర్పాటుకు ఎదురు చూపులు.

*మోత్కూర్, మార్చి 05 ప్రభాతవార్త;*

వేసవి కాలం ఇప్పుడిప్పుడే తన ప్రతాపాన్ని చూపిస్తోంది. భానుడి భగభగలకు సాధారణ ప్రజలే ఇళ్ల నుండి బయటకు రావాలంటే జంకుతుంటే, ఆ ఎండనే నమ్ముకుని, అదే ఎండలో నిలబడి పొట్ట పోసుకోవాల్సిన చిరు వ్యాపారుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారుతుంది. మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారుల వెంట, పట్టణములో తిరుగుతూ, ప్రధాన కూడళ్లలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే కుటుంబాలు ఉపాధి కరువై, ఎండ వేడికి తట్టుకోలేక అల్లాడిపోతున్నాయి.

**నీడ లేని బతుకులు...**

ఎండలో శ్రమలుపట్టణంలోని ప్రధాన కూడళ్లు, రోడ్డు పక్కన తాత్కాలికంగా వేసుకున్న చిన్న గుడారాలే వీరికి దిక్కు. కూరగాయలు, పండ్లు, బజ్జీలు, చాట్ బండార్లు, చల్లని పానీయాలు టీ లు విక్రయించే వారు ఉదయం నుండి రాత్రి వరకు రోడ్డుపైనే గడుపుతున్నారు. అయితే,



పెరుగుతున్న ఎండల కారణంగా మధ్యాహ్నం వేళల్లో జనసంచారం పూర్తిగా తగ్గిపోతోంది. దీంతో గంటల తరబడి కస్టమర్ల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. సరైన షెడ్లు లేకపోవడం, రేకుల కింద లేదా ప్లాస్టిక్ కవర్ల నీడన గడపాల్సి రావడంతో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో కనీసం తాగడానికి మంచినీటి సదుపాయలు మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడం వారి కష్టాలను రెట్టింపు చేస్తోంది.

**ఆదాయం గాలిలోకి...**

అప్పుల బాధలు ముంగిట్లోకిగత కొద్ది రోజులుగా వ్యాపారాలు గణనీయంగా తగ్గిపోయాయని, పెట్టుబడి కూడా రావడం లేదని చిరు వ్యాపారులు వాపోతున్నారు. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు వంటి నిత్యావసరాలు ఎండ తీవ్రతకు త్వరగా పాడైపోతుండటంతో భారీగా నష్టపోవాల్సి వస్తోంది. రోజంతా ఎండలో మాడినా, సాయంత్రానికి చేతిలో చిల్లిగవ్వ మిగలడం లేదని ఒక పండ్ల వ్యాపారి తన గోడును వెళ్లబోసుకున్నారు. చాలా మంది వ్యాపారులు ప్రైవేట్ అప్పులు తెచ్చి వ్యాపారాలు చేస్తుండటంతో, వడ్డీలు కట్టలేక ఆర్థికంగా కుంగిపోతున్నారు.

**అందని ప్రభుత్వ సాయం**

ప్రభుత్వం వీధి వ్యాపారుల కోసం ప్రవేశపెట్టిన పిఎం స్వనిధి వంటి పథకాలు, గుర్తింపు కార్డులు, ఇతర సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో అర్హులకు పూర్తిస్థాయిలో అందడం లేదు. గుర్తింపు కార్డులు లేక అనేకమంది బ్యాంక్ రుణాలకు దూరం అవుతున్నారు. మున్సిపల్ అధికారులు వీధి వ్యాపారుల కోసం ప్రత్యేకంగా వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయాల్సి ఉన్నా, ఆ దిశగా అడుగులు పడటం లేదని విమర్శలు వస్తున్నాయి. అటు నాయకులు ఇటు అధికారులు తమ సౌకర్యాలపై శ్రద్ధ చూపడం లేదని వ్యాపార వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**అధికారులు స్పందించాలి:**

పట్టణ ఆర్థిక వ్యవస్థలో భాగమైన చిరు వ్యాపారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, మున్సిపల్ యంత్రాంగంపై ఉంది. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు, వీధి వ్యాపారుల కోసం నీడ నిచ్చే షెడ్లను నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వారికి తక్షణమే గుర్తింపు కార్డులు ఇచ్చి, తక్కువ వడ్డీకే రుణాలు అందేలా చూడాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. ఈ వేసవి గండం నుండి గట్టెక్కేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, అనేక కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని వారు కోరుతున్నారు.